Reg. No. 1118

విడిపత్రిక అణాన్నర.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ప్యాక్టరి మధురరోడ్డు తిరుచినాపల్లి
కార్యాలయము 129. పెద్దబజారు తిరుచినాపల్లి.
చంద్రా క్వాలిటి వజ్రములు
పటిష్టమగుటచే దీర్ఘకాలము వస్తుంది
నమ్మకమైన సీక్ లాట్టు
అన్నిపూళ్లలో పరాబు వ్యాపారులవద్ద దొరకును
మెనేజింగ్ పార్టనర్లు
M.R.R. శ్రీరాములు చెట్టి M.S. కృష్ణమూర్తి శెట్టి
జనరల్ మేనేజర్ కె. జగదీశ్వరులు
కె. జగదీశ్వరాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు

ఆంధ్రపత్రిక

31600

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 4-7-1944 No 81

# ఓర్నీ-ఓడాన్ నదులమధ్య జర్మన్‌సేనలఎదురుదాడులు

## మిత్రస్థావరం చెక్కుచెదరలేదు

### జర్మన్ రిజర్వుదళాల ప్రయోగం

లండన్, జూలై 2: జర్మను సేనలు విడి, విరామంలేకుండా ముట్టడిసాగిస్తున్నప్పటికీ, ఓడాన్‌నదివద్ద మిత్రసేనలు ఏర్పాటుచేసుకున్న స్థావరం చెక్కుచెదరలేదని ఈ రాత్రి వెలువడిన 'సుప్రీమ్' కార్యాలయప్రకటన తెలియజేస్తున్నది. ఈ స్థావరానికి పశ్చిమంగా శనివారంనాడు భయంకరమైన యుద్ధం సాగింది. ఓడాన్ ఓర్నీనదులమధ్య మిత్రసేనలకు వశపడిన త్రికోణాకారప్రాంతాన్ని మొదలంట నరికివేయడానికి జర్మన్‌సేనలు వెంట వెంటనే అనేక ఎదురుదాడులు జరిపినవి. శనివారం మధ్యాహ్నానికి జర్మన్‌సేనలు మిత్రస్థానాలలోకి కొంతవరకు చొచ్చుకురాగలిగినవి గాని, తర్వాత వాటిని తరిమివేయడమైనది. శత్రుటాంకులు, సైనికులు విస్తారంగా నష్టపడ్డారు. పెద్దపెట్టున మరొక దాడి జరపడానికి జర్మన్‌టాంకు, కాల్బల దళాలు ఒకచోట సమాయత్తపడుతుండగా, వాటిపై మిత్రసేనలు సకాలంలో దాడిజరిపి నాశనంచేసినవి. ఒక్కదెబ్బలో 47 జర్మన్‌టాంకులు నాశనమైనవి.

ముందు విపరీతంగా ఫిరంగులనుకాల్చి మిత్రసేనలు కేన్‌పు వైదుతిదిశగా చొచ్చుపరావడానికి నిన్న తిరిగి విజృంభించినవని ఆదివారంనాటి జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది.

### మిత్రసేనలదే పైచెయ్యి

ఓడాన్ నదివద్ద బ్రిటిషుసేనల వశమైన భూభాగం స్థిరంగా మిత్రసేనల చేతులలోనే వున్నదనీ, 72 గంటలసేపు జర్మనులు నిర్విరామంగా జరిపిన ఎదురు దాడులు విఫలమైనవనీ, పరిస్థితి మొత్తంమీద సంతృప్తికరంగానే వున్నదనీ "సుప్రీమ్" కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఇక్కడ మిత్రసేనలదే పైచెయ్యిగా వున్నదనీ, ఎక్కడ ఎప్పుడు కొత్తదెబ్బ పడుతుందో రోమెల్ ఊహించలేకపోతున్నాడనీ కూడా తెలుస్తున్నది.

ప్రత్యేక రిజర్వుదళాలలో కొన్నిటిని సైతం మార్షల్ రోమెల్ ప్రయోగిస్తున్నాడు. అంటే మిత్రసేనల వ్యూహం సఫలీకృతమవుతున్నదన్నమాట. జర్మన్ రిజర్వుదళాలను యుద్ధరంగానికి తెప్పించడమే మిత్రవ్యూహం. గడచిన మూడు నాల్గు రోజులలో జర్మనులు 24 ఎదురు దాడులు జరిపి విఫలులైనారు. 1 వ షేదీన టిల్లీ-కేన్ ప్రాంతంలో తొమ్మిది ఎదురు దాడులు జరిగినవి.

ఓడాన్ నదివద్ద 'డ్రిజ్జిపెండ్' స్కాచ్ సేనలశక్తమై ఇప్పటికి ఐదురోజులైంది; ఈ ఐదురోజులలో ఈ స్థానం బాగా బలపడింది. ఇక్కడ బ్రిటిషు బలసమీకరణ నిర్విరామంగా సాగిపోతున్నది.

ఫ్రాన్స యుద్ధంలో ఆదివారంనాడు ప్రప్రథమంగా విరామం ఏర్పడింది. అమెరికనుసేనలు, జర్మనుసేనలు ఖైదీలుగా పట్టుబడిన ఎనిమిదిమంది జర్మను నర్సులను మార్చుకునే విషయమై రాయబారాలు జరుపుకున్నారు. కామాంట్ ప్రాంతంలో ఇద్దరు అమెరికను ఆఫీసర్లు, ఇద్దరు జర్మను ఆఫీసర్లు ఎండలో చలికాచుకుంటూ నిలుచుని ఇష్టాగోష్ఠి జరుపుకున్నారని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ప్రకటన.

### చెర్బోర్గు మరమ్మతు

చెర్బోర్గు ద్వీపకల్ప విముక్తి సమాప్తమైందని జనరల్ ఐసెన్‌హోవర్ కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

టిల్లీకి దక్షిణంగా మాత్రం జర్మనులు ఎదురుదాడులు జరిపారు. మిత్రసైన్యాల ఆగమనాన్ని అరికట్టే ఉద్దేశంతో జర్మనులు చెర్బోర్గు రేవులో పెద్దపెద్ద నౌకలను ముంచివేశారు. డాకులను శత్రుసేనలు చాలావరకు నాశనం చేసినవి కూడా. ప్రత్యేక అమెరికను దళాలు శత్రువుముంచిన నౌకలను పైకి దీస్తున్నవి. రేవువద్దకు వచ్చే రైలుమార్గాలను కూడా రోమెల్ ఇంజనీర్లు ధ్వంసం చేశారు. అమెరికను ఇంజనీర్లు వీటిని త్వరత్వరగా మరమ్మతు చేస్తున్నారు.

ఓడాన్ ప్రాంతంలోకి జర్మనులు తెస్తున్న ఆదనపు సేనలపై "రోస్లీ" అనే మిత్రయుద్ధనౌక కాల్పులు సాగించి, ఆ శత్రుసేన ముందుకు కదలకుండా చేయగలిగింది. రష్యను రంగంకోసం ఉద్దేశింపబడిన రిజర్వుదళాలను సైతం రోమెల్ ఫ్రాన్సరంగానికి తిప్పప్రయత్నించాడు.

### 11 శత్రుదళాలు

ప్రస్తుతం జనరల్ మాంట్‌గోమెరీని 11 శత్రుదళాలు ప్రతిఘటిస్తున్నవి. ఐదు ప్లాటూన్ ట్రూప్ దళాలు; రెండు పాంజెర్ దళాలు; నాల్గు కాల్బల దళాలు ప్రతిఘటిస్తున్నవి. ఇప్పటివరకు 40,000కు పైగా శత్రుసైనికులు ఖైదీలుగా చిక్కినరని అధికారుల లెక్కవల్ల తేలుతున్నది.

# జర్మన్ విదేశాంగ కార్యాలయం మార్పు

## మిత్ర విమాన దాడుల ఫలితం

లండను, (రేబుల్‌ద్వారా): జర్మను విదేశాంగశాఖలో కొంతభాగం బ్రెమెనకు 80 మైళ్లు ఈశాన్యంగా వున్న లీబెనో అనే పట్టణములోని స్త్రీల శాంసెంట్రేమను క్యాంపుకు మార్చబడిందని "డెయిలీ టెలిగ్రాఫ్" పత్రిక లిస్బను (పోర్చుగల్) విలేఖరి వ్రాస్తున్నాడు. మధ్య జర్మనీపై మిత్రమానదాడులు విపరీతంగా జరుగుతుండడమే ఇందుకు కారణమట. ఈ కొత్త భవనంలో ఇదివరకు పిన్నీ ఎత్తిన పసిపిల్లలను వుంచుకుండే వారట.

## రెక్కల బాంబుల తావులపై దాడి

లండను, జూలై 2: ఇంగ్లాండు ఆగ్నేయ కోస్తా మీదను ఫ్రాన్సు ఉత్తరపు కోస్తానుండి జర్మనులు రెక్కల బాంబులను ప్రయోగిస్తున్నారు. అని ఎక్కడినుండి ప్రయోగింపబడుచున్నవో ఆ స్థావరము పాన్ డికలేవద్దఉన్నది. దానిమీద నేటి సాయంకాలం మిత్రరాజ్యాలు తీవ్రంగా బాంబులను వేసివచ్చెను. నేడుదయం అమెరికను బాంబర్లు కూడా ఆచట బాంబులు వేసెను.

ఇప్పుడు రెక్కల బాంబుల ప్రయోగం దీర్ఘకాలం నిలిచిపోయి కొంత విరామం లభించినది.

# గ్రామాల్లోని స్త్రీలజీవితాన్ని పునరుద్ధరించాలి

## కస్తూరిబా స్మారకనిధి వినియోగం

### గాంధిమహాత్ముని విస్పష్టప్రకటన

పంచగని, జూలై 2: కస్తూరీబా స్మారక నిధి ధర్మకర్తల సమావేశం శనివారం పూనాలో జరిగింది. మహాత్మా గాంధి అధ్యక్షత వహించారు. గుజరాతీలో మాట్లాడుతూ మహాత్ముడు ఇల్లా చెప్పారు: "ఈ ధర్మనిధికి నన్ను అధ్యక్షుణ్ణిగ పెట్టారన్న సంగతి బెయిల్లో వుండగా పత్రికలలో చదివాను. నాకు ఆశ్చర్యం వేసింది. విడుదలయ్యాక, యీ నిధిని యెల్లా వినియోగించాలో ఏ ఏ మార్గాలు అనుసరించాలో నిర్ణయించటానికి నన్నిల్లా నియమించారు గాబోలునని మళ్లీ సర్దుకున్నాను. అసలు ఈ పూహకు జనకుడు సరోజినీ దాస్ గాంధి. కాకినాడలో మాత్రమే నిధి పోగుచేసి నాకిచ్చి నూలువడికట, ఖద్దరు పారిశ్రమను ప్రోత్సహించటానికి ఏర్పాట్లు గావించాలని ప్రారంభించాడు. ఆవిషయం స్ఫురణకువచ్చి ఈ అభిప్రాయం మరింత బలపడింది అయితే దైనందినవ్యవహారాల్లోను, సమావేశాల్లోనూ పాల్గొనే భారం నాపైన వేసుకోలేదు. ఉపాధ్యక్షులైన సర్ పురుషోత్తందాస్ ఠాకూర్దాస్ గారే వాస్తవానికి అధ్యక్షులన్నమాట.

"ఆ నిధి వసూలౌతూంటే కస్తూరిబా స్వర్గస్థురాలైంది. ఆమె స్మృతిచిహ్నంగా ఒక జాతీయ స్మారకాన్ని నెలకొల్పాలని ప్రజలకు బుద్ధిపుట్టింది. అప్పుడు అసలు ఈ పుణ్యము జనకుడు తన నిధిగూడా ఇందులో కలిసేసేడు. ఈ విధంగా ఈ ధర్మసంస్థ ఏర్పడింది. కస్తూరిబా ఒక సామాన్యస్త్రీ. గ్రామాల్లో నివసిస్తూ, గ్రామీణుల సేవచేస్తూ, తన జీవితాన్ని గ్రామీణులకు అంకితం జేసింది. గ్రామస్త్రీల, పిల్లల శ్రేయస్సుకి ఈ నిధిని వినియోగించాలనే పుద్దేశ్యం ఎంతో సత్యంగా వుంది. దాతలూ, ధర్మకర్తలూ గూడా వివిధగ్రామాల్లో వుండే స్త్రీల, పిల్లల శ్రేయస్సుకే నా అర్థమేమిటో తెలుసుకోవటం మంచిది. గ్రామాల్లోవుండే స్త్రీల పిల్లల యావత్తు జీవితాన్ని పుద్ధరించటమే నా సంకల్పం. అంటే, మాతా శిశు రక్షణాలయాలు, ఆరోగ్యం, ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఇవన్నీ అందులో వున్నాయి. విద్యలంటే హిందూస్థానీ తాలిమిసంస్థ పద్ధతులపైన బోధింపబడే ప్రాథమిక విద్య. అనగా పట్టణాల్లోనూ, నగరసీమల్లోనూ, విదేశాలల్లోనూ, భరత విశ్వవిద్యాలయాల్లోనూ ఈనిధిని వినియోగించటానికి వీలులేదు.

"ఒక స్మారక చిహ్నానికేమిటి-75 లక్షలేమిటి అని వెంటనే ఎవరికైనా అనిపించ

4-వ పేజీ చూడుడు



# డెన్మార్కులో గందరగోళం

స్టాక్‌హోమ్, జూలై 2: డెన్మార్క్ ప్రధాన నగరమగుకోపెన్‌హేగన్‌లో పెద్ద సమ్మె జరుగుతున్నది. తమ కోర్కెలను నాజీలు తీర్చేటట్లు చేయవలెనని సమ్మెదారులు స్వీడన్ ప్రభుత్వాన్ని కోరినారని తెలుస్తున్నది. కొంత వ్యవధి లేకపోతే ఈ విషయమై తానే మీ చేయజాలనని స్వీడన్ ప్రభుత్వం అన్నదట. డెన్మార్క్‌లోని నాజీసంస్థ ఒకటే చిత్రవధలు గావిస్తున్నదట. ఆ సంస్థ రద్దుకావలెననీ, సమ్మెకని పగపట్టి తమ నాయకులపై దారుణ చర్యలకు అధికార్లు గడంగరాదనీ, నగరంలో యథాప్రకారం విద్యుచ్ఛక్తిప్రయోగం స్థిరం కావలెననీ సమ్మెదారులు కోరుతున్నారు.

## ప్రపంచ ఆర్థికనిధి: వెండి, బంగారాల స్థితి

వాషింగ్‌టన్, జూలై 2: ప్రపంచ ఆర్థికనిధి ప్రతిపాదనలో వెండి సంగతి మరచిరనీ, దానికి తగిన ప్రాముఖ్యమిచ్చి, వివిధ దేశముల కరెన్సీ మారకం వెండి, బంగారాముల రెంటిలోనూ వుండునట్లు చేయవలెననీ లేనిపక్షంలో వెండికి విలువ పోతుందనీ 25 గురు సెనెటర్లు ప్రెసిడెంట్ రూజువెల్టుకు ఒక మహజర్ పంపినారు

# మిట్కినారంగములో మిత్రసేనల పురోగమనం

## ఇంఫాల్‌కు ఈశాన్యంగా శత్రుసైనిక సమీకరణ

కాండీ, జూలై 2: ఆగ్నేయాసియా సైనికశాఖాధిపతి కొద్ది లిట్లు ప్రకటించుచున్నారు: ఉక్రులకు యీశాన్యంగా స్థావర మేర్పరచుకొనియున్న జపాను సైనిక దళముపై బ్రిటిషుసైకులు భారీయుసైకుం దాడి వెడలి అచటి జపాను సైన్యమునకు చాలా నష్టము కలుగజేసిరి. ఇప్పుడు మిత్రసైన్యం ఉక్రులకు 4 మైళ్ల సమీపంలోనికి చేరినవి. శత్రుసేనలతో ఖుస్తాక్ వద్ద సంఘర్షణము జరిగెను. ఇది ఉక్రులకు 8 మైళ్లు నైరృతిగా ఉన్నది. ఖుస్తాకునకు 5 మైళ్లు పడమరగా గస్తీ సేనల సంఘర్షణ మొకటి జరిగెను. కొహిమా-ఇంఫాలు రస్తాకు తూర్పుగా ఉన్న పోర్బంగువద్ద శత్రుసేన యొకటి తీవ్రంగా ఎదిరించింది. కాని అచటినుండి ఆ శత్రుసేన పూర్తిగా రూపుమాపబడెను.

### ఉక్రుల్ వద్ద సైనిక సమీకరణ

ఇంఫాలుకు యీశాన్యంగా 35 మైళ్ల దూరంలో ఉన్న ఉక్రులవద్దనే జపానువారు బలమైన సేనలను సమకూర్చుకొనుచున్నారు కాని, మిత్రసేనలు పలువైపుల నుండి వచ్చి యీ ప్రదేశమును ఆవరించుచున్నవి. ఉత్తరమునుండియు పశ్చిమమునుండియు మనసేనలు పోవుచున్నవి. పశ్చిమమునుండిపోవుచున్న సేనలిప్పుడు ఉక్రులకు 8 మైళ్లదూరములో ఉన్నాయి. ఉక్రులనుండి జపానుసేనలను పూర్తిగా తొలగించుటవల్ల ఇంఫాలును రక్షించుటకై పోరాడుచున్న మిత్రసేనలకు కష్టము తగ్గగలదు.

### మిట్కినావద్ద పోరాటం

మిట్కినాకు యెదురుగా అయిరావతీ నదికి తూర్పువైపున మాయింగ్నా మీదకు చిండిట్ సేనలు కొన్ని దుడెత్తి చాలా జయప్రదంగా శత్రువును సాధించి ముందుకుపోగల్గెను. రక్షణశ్రేణులను ఛేదించెను. 40 మంది జపానుసైనికులు నష్టమై, చిండిట్ సేనకు నష్టమేమీ కలుగలేదు. మిట్కినా వద్దనున్న జపానుసేనకు సరకులను, సామగ్రులను సప్లయిచేసెడి పడవులను పెక్కింటిని చిండిట్ సైనికులు నష్టపరచిరి. మిట్కినారంగంలో చైనా అమెరికను సేన కొంత వరకు ముందుకు పోగల్గెను. మోగాంగు లాయలో పారెంటు సమీపంలోను చైనా సైనికుల గస్తీ చర్యలు చురుకుగా సాగుచున్నవి.

### జాలన్ అమెరికా పయనం

చుంకింగ్, జూలై 2: అమెరికా సంయుక్తరాష్ట్ర ఉపాధ్యక్షులు హెన్రీవాలస్ గారు నేడు లాన్‌చౌనుండి బయలుదేరి సంయుక్తరాష్ట్రములకు పయనమైనారు.

# సిసినా మిత్రసేన వశం

రోమ్, జూలై 2:—అమెరికను పంచమసైన్యం సిసినా పట్టణమును ఆక్రమించినదని అధికారికంగా ప్రకటింపబడెను.

ఇటలీ పశ్చిమ తీరమందున్న సిసినా పట్టణమును అమెరికను సేన ఆక్రమించడం, నీనానగరం వైపుకు మిత్రసేన మరింత ముందుకు పోవడం. ఇటలీ తూర్పుసముద్రతీరమున అడ్రియాటిక్కు కోస్తామీద నున్న అంకోనా వైపుకు మిత్రసేనలు మరింత పురోగమించడం, ఇవే నేటి ఇటలీయుద్ధ విశేషములని అచటి భారతీయపటాలములతో నున్న ప్రత్యేకవిలేఖరి యగు అబ్దుల్ ఖాలేను కురేషిగారు వ్రాయుచున్నారు.

లెగ్‌హార్న్ రేవుకు దక్షిణంగా సిసినా పట్టణంకలదు. ఈ పట్టణమును పట్టుకొనుటకై రాత్రి యంతయును చాలా ఘోరమైన పోరాటం జరిగింది. రోమునగరాక్రమణ యనంతరము ఇంత దారుణ పోరాటం ఉభయ సేనలకు జరిగియుండలేదు. ఈ నగరంలో ఎక్కడ చూచినా, జర్మనులు మాటుపెట్టిన మందుగనులే కన్పించుచున్నవి.

మిత్రమండలి బాంబరు విమానాలు హంగరీరాజ్య ముఖ్యపట్టణమైన బుడాపెస్టు నగర సమీపంలోనున్న కిరసనాయిలు పరిష్కరణ యంత్రాలయములమీద బాంబులు వేసెను. యుగోస్లావియాలోని కొన్ని ప్రాంతాలమీద కూడా బాంబులు వేయబడెను.

## లెబనాన్, సిరియా స్వతంత్రరాజ్యాలు!

జెరూసలెం, జూలై 2: లెబనాన్, సిరియా ప్రజాస్వామిక రాజ్యాల స్వాతంత్ర్యాన్ని ట్రూస్ జోడ్డాన్ ప్రభుత్వం గుర్తించింది.

# మిన్‌స్కురంగంలోని నాజీసేనకు ప్రమాదం!

## యూక్రేన్‌లో కొత్తదాడికి సోవియట్ సన్నాహాలు

మాస్కో, జూలై 2: వైటు రష్యాకు ముఖ్యపట్టణమైన మిన్‌స్కు నగరమునకు వాయవ్యంగాయున్న త్రాస్నోయీ అను రైలుస్టేషనును రష్యనులు పట్టుకొనిరి. మిన్‌స్కునుండి విల్నాకుపోయెడి రైలు మార్గమును మిన్‌స్కునుండి లిట్వోస్కుకు పోయెడి రైలుమార్గమును రష్యనుసేనలు ఛేదించి ఆక్రమించాయి. ఇందువల్ల మిన్‌స్కు నగరమును ఆక్రమించి దానిని రక్షించుకొనుటకై పోరాడుచున్న 2 లక్షల జర్మనసేనకు వస్తుసామగ్రులు పోవుటకు మార్గమికలేదు. కనుక ఆజర్మనుసేన అచట నిరాధారమై బంధింపబడినట్లయినది.




### మిన్‌స్కుపై ఫిరంగి కాల్పులు

నేటిరాత్రి రష్యనులు మిన్‌స్కు నగర బాహ్యారక్షణ శ్రేణులపై ఫిరంగులను కాల్పుచున్నారు. జర్మనుసేన మహాప్రవాహమువలె వెనకకు త్రోసివేయబడుచున్నది. బెరెసీనానదీతీరమునకు చేరి అనదిని దాటుచున్నది.

ఇది యిట్లుండగా దక్షిణరష్యాలో యూక్రేను రంగములో కొత్త దుడెయాత్రను స్టాలిను ప్రారంభింపబోవుచున్నాడు.

### మిన్‌స్కుపై చక్రబంధం

మార్షల్ రొకొసొవిస్కి ఆధ్వర్యదళాలు మిన్‌స్కుపై దక్షిణదిశగా కమ్ముకుపోతున్నాయి. విల్నా, బొర్నొ విషిపట్టాల దిశగా రష్యనుసేనల పురోగమనం సాగుతోంది. మరికొన్ని సేనలు దెబ్బలవల్ల జర్మనులు వాయవ్య, నైరృతి దిశలనుంచి మిన్‌స్కునగరంలోకి తిరోగమించవలసి వస్తోంది. మిన్‌స్కునుంచి జర్మనులు పారిపోకుండా రష్యనులు వ్యూహం వేస్తున్నారు.

# లాఠీదెబ్బలవల్ల మరణము

## ఇద్దరు పోలీసుల అరెస్టు

కరాచీ, జూలై 2: గత ఫిబ్రవరి మాసమున సోల్లబజారులో జరిగిన సంఘటనలో ఒకడు మరణించియుండెను. కొంతమంది మోహరులు గాయపడియుండిరి. ఈ సందర్భమున యిద్దరు పోలీసు కానిస్టేబిళ్లను అరెస్టుచేసి విచారణకుపంపిరి. ఇందువిషయమై సింధు ఎసెంబ్లీ బడ్జెటు సమావేశములో ప్రస్తావన జరిగియుండెను. విచారణ జరుగుటకు ప్రభుత్వమువారు ఒక మేజస్ట్రేటును నియమించియుండిరి. ఈ యిరువురు పోలీసుల లాఠీదెబ్బలవల్ల ఆ మనిషి చనిపోయెనని మేజిస్ట్రేటు నిర్ణయించెను. (అ. ప్రె.)

## బొగ్గు కంట్రోలు

కలకత్తా, జూలై 1: ఇండియాప్రభుత్వ సప్లయిశాఖ సభ్యుడగు సర్ రామస్వామి మొదల్యారుగారు నేడు బొగ్గుకంట్రోలు బోర్డుసభకు అధ్యక్షత వహించిరి. బొగ్గు రవాణా, పంపకము, కార్మిక సమస్యలకు సంబంధించిన విషయములు సభలో చర్చింపబడెను. (అ. ప్రె.)

# వోట్లసంపాదనకే ఈ పాకిస్థాన్ నినాదం

## అహ్రార్ సభలో ప్రముఖుల ప్రసంగాలు

లాహోర్, జూలై 2: ఓట్లు సేకరించుకోవటానికే పాకిస్థాన్ పన్నాగం. యిది భారతదేశంలోని ఎన్నటికీ సాధ్యంకాదు. అని అహ్రార్ సభ ఆహ్వానసంఘాధ్యక్షులు మౌల్వీ షబ్బీర్ ఆలీఅజ్జార్ (ఎం. ఎల్. ఎ.) గారు గత రాత్రి తమ వుపన్యాసంలో చెప్పారు. కలకత్తా పూర్వపు మేయరు సయ్యద్ బుర్హాన్‌గారు అధ్యక్షత వహించారు.

మౌల్వీ షబ్బీర్ ఆలీ గారు ఇల్లా చెప్పారు:—

పాకిస్థాన్ యిచ్చేదిలేదని బ్రిటిషువారు చెప్పారు. అయినా వారితో పోరాడటానికి జిన్నాగారికి ధైర్యంచాలదు. కాని తన లక్ష్యానికి అడ్డువస్తే హిందువులన్, సిక్కులను అణచివేస్తానని మాత్రం ప్రగల్భాలు చెబుతున్నాడు. 'షహీద్‌గంజ్' అనే నినదం పుసలోగించే అహ్రార్లను జయించలేక పోయారు. ఇక పాకిస్థాన్ నినదం పట్టుకున్నారు. ఇది సత్యదికాదు. టివానాగారితో ఓడిపోయాక అయినా జిన్నాకు వివేకంకలగవలసింది. జిన్నాగారు యద్ధంపట్ల రెండాపుల దూడగా వున్నాడు. వ్యక్తిగతంగా సహకారం చెయ్యొచ్చునట సమస్తిగా సహాయం ఇవ్వరాదట. ఇద్దరిని మెప్పించటం పాగే వ్యవహారంకాదు బ్రిటిషువారిని మెప్పించ దలచుకుంటే సిక్కిందర్ చూపిన మార్గాన్నే పోవచ్చు. ఇక ముస్లిం ప్రజలను అట్టేకాలం మోసపుచ్చలేరు. మన అహ్రార్ నాయకుడు మౌల్వీమిసర్ ఆలీ గారిని హత్యచేసిన కుట్రదారులను పట్టుకోవటానికి ప్రభుత్వంవారు ప్రత్యేకవుద్యోగులను నియమించాలి.

అగ్రనాయకులు అస్వస్థులై వున్నందున రాత్రి మాట్లాడతారు.

### తీర్మానాలు

విచారణ లేకుండా అనేకవేల మందిని కారాగారాల్లో బంధించటాన్ని ఖండిస్తూనూ, వారిని విచారణకు తేవలెననీ లేకపోతే విడిచిపెట్టాలెననీ, షేక్ హసనుద్దీన్ వంటి రాజకీయ నాయకులపై నిషేధాజ్ఞలు వుపసంహరించుకోవాలనీ, బెంగాల్ సభను గవర్నరు వాయిదా వెయ్యటం అన్యాయమనీ, హాజీ యాత్రికులకు సౌకర్యాలు ఏర్పరచ వలసిందనీ తీర్మానించారు.

## ఒరిస్సా కాంగ్రెసు ప్రముఖుని విడుదల

కటకము, జూలై 1: 1942 సం॥ ఆగస్టులగాయకు డిటెన్షనులోనుండిన ఒరిస్సా కాంగ్రెస్ నాయకుడు అచయ్య హరిహరదాసుగారును, కృపాసింధు కొటారుగారును విడుదల చేయబడిరని బరంపురమునుండి వార్తవచ్చినది. గోకుల నానా మహంతీగారు విడుదల చేయబడిరని బాలసోరునుండి వార్తవచ్చినది. ఈ ముగ్గురు గాంధి సేవాసంఘ సభ్యులైయున్నారు. అ. ప్రె.

# రాజాజీతో రాజకీయాలోచనలు

## పంచగనిలో బాపూజీ

పంచగని, జూలై 3: వాతావరణం చాలా హాయిగావుంది. ఇక్కడికి వచ్చినప్పటినుంచి మహాత్ముడు గత రెండేళ్లలో సంఘటనలను, యుద్ధంవల్ల భారతదేశంలో గలిగిన ఫలితాలను ప్రశాంతంగా సింహావలోకనం చేస్తున్నాడు. ఇక్కడ వాతావరణం అనుకూలంగా వుండటంవల్ల ఆయన కోలుకోవటానికి సవ్యమైన నిర్ణయాలు గావించటానికి వీలుగావుంటుంది. బ్రిటిషువాళ్లు ఇండియానుంచి వెళ్లిపోవాలని కాంగ్రెసుతీర్మానించటం, నాయకులు అరెస్టుగావటం, దేశంలో ఏర్పడిన పరిస్థితులూ విదేశాలవారి అభిప్రాయాలు వీటన్నిటిని ఆకళించుకొని అవగాహన చేసుకోవటంలో మహాత్మునికి రాజాజీ తోడ్పడుతాడు.

పార్సీలూ, ముస్లింలూ గాంధీజీతో లేరని తెలిపేవారికి ప్రార్థనవేళల వచ్చే సమూహాన్నిచూస్తే చక్కనిపాఠం నేర్చుకున్న వాళ్లవుతారు. స్వ. వి.

## గాంధిజీ మౌనం

పంచగని, జూలై 3: మామూలు ప్రకారం గాంధిమహాత్ముడు నేడు ఉదయమున కొంత దూరం నడిచారు. నేడు సోమవారము అవటంచేత మౌనం అవలంబించాడు. ప్రేక్షకు లెవ్వరిని చూడలేదు.

## గాంధిజీకి స్వాగతం

పంచగని, జూలై 2: శ్రీ ఆర్. జి. సోమాన్ ఎం. ఎల్. సి, సతారా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గోసావీ, సతారా కస్తూరీబాయ్ స్మారకనిధికి జెందిన డి॥ బి॥ ఎమ్. బి. మూఛాగారలు నేటి ఉదయము గాంధిమహాత్ముని కలిసికొనిరి. వాయి వాలంటీరు సేవాదళ బాలబాలికలు కాలినడకను వచ్చి గాంధిమహాత్ముని దర్శనముగావించిరి. మహాత్ముడు మధ్యాహ్న సమయమున రాగానే పంచగనిలో మహాత్మునికి ఆతిథ్యమొసంగుచున్న శ్రీ నాన్‌జీ కాలిదాసుగారున, యింకా 15 మంది గాంధి మహాత్ముని పుష్పమాలాలంకృతునిగా నొనరించిరి." అ. ప్రె

## వార్ధా విద్యావిధానములో చూపట్టిన అభివృద్ధి

పూనా, జూలై 2: పూనాలో గాంధిమహాత్మునితో మాకాంచేసి యుండిన హిందూ తాల్మీసంఘ కార్యదర్శి ఆచార్యనరంగారు వార్ధావిద్యా విధానమునందు చూపట్టిన అభివృద్ధిగూర్చి మహాత్మునికెరింగించిరి. సదరు విద్యా విధానమువల్ల కలిగిన ప్రోత్సాహకరమగు ఫలితములు గూర్చియు, ముఖ్యముగా సేవాగ్రామ పాఠశాలలోను, భార్‌లోను కలిగిన ఫలితములను గూర్చియు తెలిసికొని మహాత్ముడు చాల ఆనందించెను. స్త్రీలయొక్కయు, పిల్లలయొక్కయు విద్యాభివృద్ధికై అవలంబింపబోవు విధానము (యిందుకై కస్తూరీబాయ్ స్మారకనిధి నుండి కొంత ద్రవ్యము ప్రత్యేకింపబడును.) వార్ధావిద్యా విధానము ననుసరించియే యుండును.

## రాజప్రతినిధి నిరాకరణ

### క్రైస్తవ మహాసభాధ్యక్షుని ఆశాభంగము

సిమ్లా, జూలై 2: "వేవేలు ప్రభువు గాంధిమహాత్ముని చూడ నిరాకరించుటయు, కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులను కలసికొనగా గాంధిజీకి అనుమతి నిరాకరించుటయు నాకు మితిలేని ఆశాభంగము కలిగించినది ప్రభుత్వమువారి దృష్టినుండి ఆలోచించినను ఈ నిర్ణయము విచక్షణరహితము, అనుచితమునై యున్నది" అని పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు అ. భా. క్రైస్తవ సభాధ్యక్షుడును, మిత్రవాద సభాధ్యక్షుడును సర్ మహారజసింగుగారు ప్రకటించిరి.

ఇకను వారిట్లు చెప్పిరి: స్వయముగా కలిసికొని తెలుపవలసిన వ్యవహారమును తెలిసికొనుటకు వర్ధమాన వాంఛనీయము మాత్రమేగాక కొన్ని సేవల, ప్రయోజనకారియునై యున్నది. రాజప్రతినిధి మహాత్ముని చూడవలసినది కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులను కలిసికొనుటకు గాంధిజీకి అనుమతి యొసంగవలసినది. ఇంతియగారు గాంధిగారిని కలిసికొనవలసినది మహాత్ముని కోరవలసినది తరువాత భారతదేశసమస్యలలో నత్యంత క్లిష్టమైనదియు, వెంటనే పరిష్కారము చేయదగినదియు నగు సాంఘిక సమస్యా పరిష్కారమునకై మార్గములు సూచించుటకు ఒక సర్వసభ సమావేశపరుపవలసినది. ఇట్లు చేయకుండిన యెడల వేవేల ప్రభువు యింకా చాల బలీయమగు స్థితిలో నుండెడివాడు.

# లీగ్‌నువెఖరిదేశదాస్యాన్ని శాశ్వతం చేస్తుంది

మద్రాస్పూర్, జూలై 2: జిల్లాముస్లిం మజ్లీసభలో మౌల్లానా అ. భా. మజ్లీల అధ్యక్షుడు క్వాజా అబ్దుల్ మజీద్ గారు ఇల్లా చెప్పారు: —ముస్లిలీగు యిప్పుడు అవలంబించే వైఖరి మన దాస్యాన్ని శాశ్వతం చేసేస్తుంది. పర్షియా లాంటి దేశాలే తమ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోలేకుండా వుంటే పాకిస్థాన్ సాధించి స్వేచ్ఛను యెల్లా నిలుపుకోగలుగుతారు? నిజమైన ముస్లిం అయినవాడు దేశదాస్యాన్ని తెంచటానికి స్వాతంత్ర్య పోరాటంలో పుంకాలి.

## నిల్లిట్, జూలై 1: అస్సాం రాష్ట్రీ జమైత్ ఉలేమా సంస్థ సభ్యులు మౌలానా రిజత్ ఆలీ, మౌలానా హఫీల్ అబ్దుల్ కరీం, మౌలానా ముస్తాకిం ఆలీ మౌలానా అత్తార్ ఆలీగారలు అనుమతి లేకుండా సభ జరపారనే నేరం ఆరోపించబడగా ముద్దాయిలు నిర్దోషులని నిల్లిట్ అడిషనలు జిల్లా మేజస్ట్రేటు తీర్పు నిచ్చారు.

# ఒరిస్సా కాంగ్రెసు ప్రముఖుని విడుదల

కటకము, జూలై 1: 1942 సం॥ ఆగస్టులగాయకు డిటెన్షనులోనుండిన ఒరిస్సా కాంగ్రెస్ నాయకుడు అచయ్య హరిహరదాసుగారును, కృపాసింధు కొటారుగారును విడుదల చేయబడిరని బరంపురమునుండి వార్తవచ్చినది. గోకుల నానా మహంతీగారు విడుదల చేయబడిరని బాలసోరునుండి వార్తవచ్చినది. ఈ ముగ్గురు గాంధి సేవాసంఘ సభ్యులైయున్నారు. అ. ప్రె.

**చికిరి**

కొరకు మాకువ్రాసి వివరములు తెలిసికొనుడు

అశోక బ్రదర్సు,

రెసిడెన్సీరోడ్, హైదరాబాద్ (దక్కన్).

WANTED

WANTED AREA STOCKISTS distributors for our own manufactured Locks, Seissors and Embossers - machine on decent commission. Apply :
M. C. Sadani & Co.,
Madar Gate, Aligarh.


## వేలం నోటీసు

**విజయనగరం యెస్టేటు యిలాకా**

విజయనగరం "ఎ" తాణాలో చేరిన వెదురువాడగ్రామంతాలూకా సర్వే నెం.40, 41, 42 లు సుమారు య 22-55 శెం. విస్తీర్ణం గలవి సాగుహక్కు నజరానాకు 8-7-44 తేదీ మధ్యాహ్నం 8 గంటలకు విజయనగరం కోటలో బహిరంగంగా వేలం వేయబడును. వేలంపరతులు తాణా అమీనుగారివద్దగాని త్రి ఎస్టేటు కలెక్టరువారి ఆఫీసులో గాని తెలుసుకొనవలయును.

(సం) కె. ఎస్. అనంతరామన్,
ఎం.ఏ. బి.సి.యస్., యెస్టేటు కలెక్టరు.


నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము :

**శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,**

హెడ్డాఫీసు: **ఏలూరు.**

కేటలాగు, సలహా ఉచితము.

**ఇండియన్ బ్యాంక్ లి॥**

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్త్ మెరీరోడ్, మదరాసు.
లోకల్ ఆఫీసులు:
యెస్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, వరళువాకం.

బొంబాయిలోను, మద్రాసుప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్‌ఆఫీసులు కలవు. ఆనుమతిపొందిన మూలధనం రు. 1,00,00,000

| | | |
|---|---|---|
| జారీచేసి, చందా వేయబడిన మూలధనము | ,, | 60,00,000 |
| 31-12-43 తేదీకి చెల్లించిన మూలధనము | ,, | 28,90,385 |
| రిజర్వుఫండు | ,, | 30,50,000 |
| మొత్తము డిపాజిట్లు | ,, | 8,43,62,549 |

రు 5/- లు అంతకు పైబడిన మొత్తములకు చేవింగ్సుబ్యాంకు అకౌంట్లు తెరవబడును. దినసరి నిలవమీద సం॥కు 2%వంతున వడ్డీయివ్వబడును.

ఎన్. గోపాల అయ్యర్, శెక్రటరి

**మూత్రవ్యాధి**

ఒకరోగి నిజమైన కథ

"అయ్యా, నేను డాక్టరును చూచిన రెండేండ్ల క్రితం కరకు చాలకాలం అమిత బాధపడ్డాను. దాహం, కాళ్లతీపు, అలసట, నిస్సత్తువ యివి నా లక్షణాలు. ఒక డాక్టరు యిచ్చిన యిన్సులైన్ మందువల్ల ప్రయోజనం లేకపోయింది. డయామెలిన్ గురించి న్యూజిలాండ్ రేడియోలో విని వెంటనే ఆ మందు తెప్పించాను.

మొదటివారం గడచిన తరువాత కొంచెం గుణం కనబడ్డది. డయామెలిన్‌వల్ల యిపుడు మంచి ఆరోగ్యం చేకూరింది. ప్రతిరోజు చేస్తూన్న మూత్రపరీక్షలో చక్కెర జాడే కనబడటం లేదు."(సం.) ఎఫ్. మిచెల్.

రోజూ మాకు యిటువంటివి అనేక జాబులు వస్తున్నవి. ఒకబుడ్డి వాడిచూడండి. దాని మహత్తుకు ఆశ్చర్యపోతారు. ప్రతి పెద్దమందుల దుకాణంలోను కెమిస్టువద్దను దొరుకుతుంది. బుడ్డి వెల రు 5/-లు. లేదా దిగువ అడ్రెసుకు వ్రాసి వి. పి. పి. గా తెప్పించుకోండి. పోస్టేజి ఉచితము.

DIAMELIN, P. B. No. 55, Delhi.
(కోరినవారికి పూర్తి వివరాలు పంపుతాము)

సోల్ యేజంట్లు :
అప్పా అండ్ కో.,
చైనాబజారు, మద్రాసు.

**పాలసుగంధితైలం**

నిద్రామెహము, మెహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగువాటిని ఖండించుటలో వజ్రాయుధం. 20 యం॥ బద్దివ.1-12-0 విపి. అ. 9

**పి. శి. ఏ. అండ్ కంపెనీ,**
ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా,
మజరాను గ్రామం:—7, సినుమొలిపిఠి, జాగ్రికాక, పెల్టెబ్ టాకీస్ ఎదుగ.


## గంటల పంచాంగం

**తారణ సం॥ ఆషాఢ శు॥ త్రయోదశి 1944 సం॥ జూలై 3 మంగళవారం**

**మం॥** త్ర ప 1-1 జ్యే రా 10-22 వర్జ్యం లేదు.

**శు॥** చతుర్దశి జూలై 4 బుధవారం

**బు॥** ఉ ప 12-14 మూ రా 10-10 వర్జ్యం రా 8-36 మె 10-11 శు.

## ఆంధ్రపత్రిక

**తారణ సం॥ ఆషాఢ శు॥ త్రయోదశి**
మంగళవారము

# విచిత్రవైఖరి

"తనను చూచుటకు గాని, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులను కలియుటకు గాని, వేవెలు ప్రభువు మహాత్మునికి అనుమతిని నిరాకరించుట నాకు అత్యధికమగు ఆశాభంగము గల్గించినది." ప్రభుత్వమును విమర్శించుచుందురనుకొను కాంగ్రెసు వారి వాక్యంగాదు. కాంగ్రెసుపై అభిమానులని చెప్పబడు ఇతర భారతజాతీయవాదుల మాటలునూ గవు.తమివాదులలో మితవాది, మితవాద మహాసభాధిపతి, అల్పసంఖ్యాకులలో క్రైస్తవ అల్పసంఖ్యాకులగు భారతీయ క్రైస్తవమహాసభాధ్యక్షులు రాజా సర్ మహారాజసింగు గారు వెల్లడించిన అభిప్రాయం. అట్టి ప్రభుత్వమిత్రులకే రాజప్రతినిధి చర్య అంత ఆశాభంగం కల్గించినపుడు, ఇక ఇతరవర్గముల కెంత ఆశ్చర్య విభ్రమములను కల్గించియుండవలెనో చెప్పనక్కరలేదు.

రాజ్యాంగ ప్రతిష్టంభనను గురించి బ్రిటిషుప్రభుత్వమీ దేశమునందును, అమెరికావంటి అన్య దేశములయందును గావించుచున్న ప్రకటనలను జ్ఞప్తియందుంచుకొనినపుడీ చర్య ప్రతివారికిని మరింత విస్మయము గల్గించును. రాజ్యాంగ ప్రతిష్టంభనకు కాంగ్రెసే కారణమనియు, ప్రతిష్టంభన అంత మొందవలెననినయెడల కాంగ్రెసు తన వైఖరిని మార్చుకొనవలెననియు, బ్రిటిషు ప్రభుత్వము రాత్రింబవళ్లు ప్రచార మొనర్చుచున్నది. కాంగ్రెసు ఆగస్టుతీర్మానమునందు సూచించిన శాసనోల్లంఘనోద్యమము నుపసంహరించుకొని తమ వైఖరిని మార్చుకొనినచో, రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుటకు తమ ఆటంకముండదని దెల్పుచుండిరి. గాంధి మహాత్ముడు ఆగస్టు తీర్మానమున సూచింపబడిన ఉద్యమమును తాను ఇంతవరకును ప్రారంభించి యుండనే లేదని ప్రకటించెను. ఈ విషయమున కాంగ్రెసు వైఖరిని కనుగొనుటకు గాను, కార్యవర్గమును కలుసుకొనుట కనుమతి నీయవలెనని గోరి యుండెను. కాని ప్రభుత్వము వారా ప్రకటనను గాని, మహాత్ముని కోరికను గాని వెల్లడించి యుండలేదు. బహుశా, ప్రభుత్వమువారి కపుడు జెయిలు నిబంధనలును, తమ ప్రతిష్టయు గూడ అడ్డుపడి యుండవచ్చును. కాని, గాంధిజీ నిపుడు బేషరతుగా కారాగారమునుండి వదలి పెట్టిరి. కనుక మహాత్ముని కార్యవర్గ సభ్యులు కలసికొన నిచ్చుటకు అనుమతించుటకు "ప్రతిష్ఠ" ఏమియు అడ్డుపడనక్కరలేదు. మహాత్ము డీసందర్భమున, ప్రతిష్టంభనను తొలగించును ద్దేశముతోడనే కార్యవర్గ సభ్యుల చూడగోరుచున్నాడు. అయినను రాజప్రతినిధి ఇపుడందుకు అనుమతిని నిరాకరించుటయే గాక, మహాత్మునికి దర్శనమొసగి, ఈ విషయమై మాటలాడుటకు గూడ నిరాకరించెను. కాంగ్రెసు వైఖరియందు మార్పు గల్గుటయే ప్రభుత్వమువారి యుద్దేశమైన యెడల, రాజప్రతినిధి అవలంబించిన ఈ వైఖరి పరస్పర విరుద్ధముగ నున్నదని చెప్పకతప్పదు.

కాని ఈ విషయమున బ్రిటిషు ప్రభుత్వ వైఖరిని జాగ్రత్తగ గమనించుచున్నవారికి మాత్రము వేవెలుప్రభుని వైఖరి ఏమాత్రము ఆశ్చర్యము గల్గింపదు. రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుటకు, బ్రిటిషు ప్రభుత్వము మొదటి నుండియు, ఒకవైపున, దుస్సాధ్యమగు పరతుల విధించుచున్నది. కాని రెండవవైపున ఆ పరతుల సంతృప్తి పరచుట అసంభవముగ నొనర్చుటకు ప్రబలములగు ఆటంకముల కల్పించుచున్నది. కాంగ్రెసు — లీగు వివాదము లేకుండుటకు నిదర్శనము. ఈ రెండు పక్షములకును ఏకీభావము కల్గిననే తప్ప రాజ్యాంగ పురోగమనము అసంభవమని బ్రిటిషుప్రభుత్వము ప్రకటించినది. అట్టి ఏకీభావమును కుదుర్చుకొనుటకు, ముస్లింలీగు నాయకుడగు జిన్నాగారిని కలియుటకు గాంధిమహాత్ముడు కోరగా— ఆ జాబును జిన్నాగారి కందజేయుటకు గూడ ప్రభుత్వము నిరాకరించెను. కాంగ్రెసు తన వైఖరిని మార్చుకొనిననే గాని, ప్రతిష్టంభనను తొలగింప వీలులేదని మరి పరతును విధించిరి. కాంగ్రెసు కార్యవర్గమును, మహాత్ముడును కలసి సంప్రదించిన గాని కాంగ్రెసు వైఖరిమార్చుకొనుటకు వీలులేదని ప్రతివారికిని దెలిసిన విషయము. అట్టి మార్పు సాధించుటకే కార్యవర్గముతో చర్చింప ననుమతింపవలెనని మహాత్ముని కోరిక. ఆ విషయము స్పష్టముగ దెలిసిన పిదప రాజప్రతినిధి మహాత్మునికి అనుమతిని నిరాకరించుటయం దర్థమేమి? రాజ్యాంగప్రతిష్టంభనను తొలగించుటకు ఏమాత్రము ఉద్దేశమున్నను, రాజప్రతినిధియు, బ్రిటిషు ప్రభుత్వమును ఈ విధముగ ప్రవర్తింతురా? బ్రిటిషు నదుద్దేశములయందు గాఢవిశ్వాసము గలవారికి గూడ, ఈజాబులయందు వెల్లడియైన బ్రిటిషురాజ్యతంత్రముయొక్క నగ్నస్వరూపము, 'కనువిప్పు'గ నుండును.

## డాకాలో 144 సెక్షను

డాకా, జూలై 1: రాత్రి 8 గంటల నుండి ఉ॥ 6 వరకు ఎవ్వరు బయటికి రాగూడదనియు, కాఫీహోటళ్ళ నన్నిటిని మూసివేయు వలెననియు తెలుపుచు జిల్లా మేజస్ట్రేటు 144 సెక్షను క్రింద ఉత్తరువు జారీచేసి యున్నాడు. ఆయుధములను ధరించి యెవ్వరు వీధులలో నడువగూడదను ఉత్తరువు యిదివరకే అమలులో నున్నది. గతరాత్రి 8 గంటలవేళ ఒకని పొడిచిరి. ఆ ప్రాంత ప్రజలపై జిల్లా మేజిస్ట్రేటు 4 వేల రూపాయలు సాముదాయిక జరిమానా విధించెను. నేటి ఉదయము, 11 గంటల వరకు కొట్లాటలు జరిగినట్లు తెలియలేదు. అ. ప్రె.

### బెంగాలు కరవుచరిత్ర

కలకత్తా, జులై 1:-బెంగాలు కరవు చరిత్రను వ్రాయుటకై ఐ. జి. పిన్నెలు ఐ. సి. ఎస్. గారిని బెంగాలు ప్రభుత్వం వారు నియమించిరి. వారి నివేదిక కరవు విచారణ సంఘమునకు చాలు చేయుదును.

# పర్లాకిమిడి మంత్రివర్గం

## పతనమునకు సంతసం

కటకము, జూలై 1:—ఒక్కొకరి యిష్టములేని పర్లాకిమిడి మంత్రివర్గము అంతమైనందుకు సంతృప్తి, సంతోషము వెలిబుచ్చు తీర్మానమొకటి నిన్న దివ్యసింగుదాసుగారి అధ్యక్షతను బ్రౌనుహాలులో జరిగిన మహాసభయం దామోదింపబడెను. నుండు మంత్రివర్గ మేర్పరుచు పనిని ఈ మిశ్రమంత్రివర్గములో చేరియున్న మైనారిటీవర్గములకు ఒప్పజెప్పుటెంతమాత్రమును పనికిరాదని తీర్మానం ద్వారా సభవారు స్పష్టముచేసిరి.

"మంత్రివర్గమును అంతముచేయుటకు గవర్నరుగైకొన్నచర్యను సభవారు ఆమోదించుచున్నారు. రాష్ట్రమునందలి అధికారులను, అనధికారులను అందరిని వెంటనే గవర్నరు కలియ దీసికొని వచ్చి, ఇప్పుడు పని చాలించుకొని వెళ్ళుచున్న మంత్రులు స్వార్థపరులై పరిష్కరింపమానిన సమస్యలను పరిష్కరించుటకు వారిని నియోగింపవలెను' అని కోరు మరియొక తీర్మానము సభలో నామోదింపబడెను. అ. ప్రె.

## ఎసెంబ్లీకాంగ్రెసు పార్టీ నాయకుని సంతసము

కటకము, జూలై 1:—ఒరిస్సాలో తిరిగి 93 సెక్షను అమలుపరిచిన విషయమై ఒరిస్సా ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీ తాత్కాలిక నాయకుడగు స్వామి విభిత్రానంద దాసుగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు.

ఈ నడమంత్రపు మంత్రివర్గముపోయినది. మెజారిటీపక్షము చెరపాలలో నుండగా తమకు విధేయులగు మైనారిటీ సహాయముతో ప్రజాప్రభుత్వమను కపట నాటకమును పొగిరుచుపద్ధతి మనరాష్ట్రములో అంతమగుటచే 93 సెక్షనును అమలుచేయు నిర్ణయము ప్రజలకు పరమ సమ్మతముగా నున్నది. ఎట్టి పక్షపాతములకు లేకుండ, పూర్వమువలె స్థితిగతులను కప్పిపుచ్చకుండ గాంధిమహాత్ముడును, రాజప్రతినిధి యు సమావేశమగుటకు మార్గము చక్కజేయబడినది. బ్రిటిషువారి విధానములన్ని ఒరిస్సాకు చాల అనర్థము కలిగినది కాంగ్రెసువారు పరిపాలనమును జయప్రదముగా నిర్వహించిన రాష్ట్రములలో ఒరిస్సా మొదటిది. కాని, దురదృష్టకరమున కాంగ్రెసు నుండి విడిపోయిన కొందరు కాంగ్రెసువెనకనుండి పొడిచిన రాష్ట్రములలో గూడ ఒరిస్సారాష్ట్రమే మొదటిది ఈ కళంకమిప్పుడు తొలగిపోయినది

(అ. ప్రె)

## సం॥ రాష్ట్రాల ముస్లింలీగులో కలతలు

### 13 గురు కార్యసంఘసభ్యుల రాజీనామా

లక్నో, జులై 3: యు పి. ముస్లింలీగు శాసనసభ్యులకు సంబంధించిన 13 కార్యసంఘ సభ్యులు తమ రాజీనామాలను కొత్త అధ్యక్షుడు రిజ్వాఉల్లాగారికి ఆదివారంరాత్రి అందజేశారని రూఢిగా తెలుస్తోంది. అల్లాబాద్‌లో జరిగిన అ. భా. ముస్లింలీగు సమావేశం కోసం ఆహ్వాన సంఘంవారు కనూలుచేసిన నిధులను అధ్యక్షులు వినియోగించిన సందర్భంలో గావించినతీర్మానానికి సంబంధం కలిగియున్నపుడు తాము కార్యసంఘసభ్యులుగ వుండలేమని వారు తెలిపారు. రాజా ఆఫ్ మహమదాబాద్, చౌదరి కలిఉజ్జమాన్, లారీ జహూర్ అహ్మద్, బేగం అయిజాజ్ రసూల్, షౌకతాలీఖాన్, అహ్మద్ అఫ్రాఫ్ సయ్యద్ జకీర్ మున్నగువారలిందు వున్నారు.

### గలభా — గోల

ముస్లింలీగు కౌన్సిల్ సమావేశమైంది చాలా అల్లరి జరిగింది. పార్లమెంటరీ బోర్డు నియామకం అయ్యాక కొందరు సభ్యులకు చాలా ఘాటుగా వాగ్వివాదాలు జరిగినవి. నవాబ్ మహమ్మదు ఇస్మాయిలుగారు అధ్యక్షులు జిన్నాగారి అనుమతిపై తాము నాల్గుమాసాలు సెలవు తీసుకుంటున్నామన్నారు. రిజ్వాఉల్లాగార్ని (వెనకటి కార్యదర్శి) అధ్యక్షులుగా పనిచేయ్యటానికి ఎన్నుకున్నారు. సార్లమెంటరీబోర్డు ఎన్నికలలో వచ్చిన అభిప్రాయ భేదాలవల్ల శాసనసభలో ముస్లిములీగు నాయకత్వానికి రాజీనామా నివ్వటానికి తాము నిర్ణయించుకున్నామని కలిఉజ్జమానుగారు ప్రకటించారు. అయినా తమ సహకారానికి కొరత వుండదన్నారు.

### కలకత్తాలో చావులు

కలకత్తా, జూలై 1; జూన్ 28, 29 తేదీలలో 28 మంది నిరాధారులను రోగులను కలకత్తా ఆసుపత్రులలో చేర్చుకొనిరి. ఈ రెండు రోజులలో 7 గురు మరణించిరి. అ. ప్రె.

# 'జర్మనీతో కలసి పోరాడుతాము'

## ఫిన్లండ్ ప్రధాని ప్రకటన

లండను, జులై 2: జర్మనీతో కలసి ఫిన్లండు పోరాడ నిశ్చయించిందని అంటూ ఫిన్లండు ప్రధాని లింథోమీస్ ఒక దీర్ఘ ప్రకటనలో ఇలా తెలియజేసినట్లు జర్మనీ వార్తాసంస్థ వెల్లడించింది: "జర్మనీ ఫిన్లండుకు ధారాళంగా సహాయం జేసింది జర్మనీతో ఏకీభవించి, ఎత్తిన కత్తిని దించడమే ఫిన్లండ్ ధర్మం. వర్షాకాలంలో వలెనే ఇప్పుడుకూడా దేశమంతా ఏకదీక్షతో యుద్ధోన్ముఖమై వున్నదని సోవియట్ డెమొక్రాటిక్ పార్టీ వైఖరివల్ల స్పష్టమవుతున్నది.

"ఫిన్లండ్ లొంగిపోవలెనని సోవియట్ రష్యా కోర్కె. మనం లొంగిపోగానే, రష్యా శాంతి సూచనలను యథేచ్ఛగా ప్రతిపాదించగలదు. వాటిద్వారా సర్వసాధారణమైన మన జాతీయ ప్రాథమిక హక్కులైనా సర్దుబాటుపబడవు. శక్తివున్నంతవరకు మనం పోరాడవలసిందే. ఏప్రిల్ మాసంలో పార్లమెంట్ ఏకగ్రీవ నిర్ణయానుసారంగా, ఇదే మన కర్తవ్యం.

## ఆలండ్ దీవులు: జర్మన్ ఆక్రమణ

స్టాక్‌హోమ్, జూలై 2:— జర్మన్ సేనలు ఆలండు దీవులను ఆక్రమించినవని విశ్వసనీయమైన తావునుండి తెలియవచ్చింది. అధికారవర్గములలో ఈ వార్త ఇంకను గ్రువపడలేదు. స్వీడెన్, ఫిన్లండు దేశాలకు మధ్యలో ఆలండ్ దీవుల వున్నవి. ఈ దీవుల ఫిన్లండుకు చెందినవి.

స్వీడెన్ (సాయంకాలం) పత్రికలు ఈ వార్తను కొట్టుచున్నవి. జర్మన్ అఫీసర్లు, ఆలండ్ దీవులలోని దుర్గరక్షణలను విమానాశ్రయములను తనిఖీచేసినారని అల్లె చోందా పత్రిక విలేఖరి వార్త.

## ఇండియాలో మరొక క్షామం

### ఎమెరీకి కార్మికపత్రిక హెచ్చరిక

లండన్, జూలై 2: భారతదేశంలో రెండవక్షామం రాగల పరిస్థితి ఏర్పడుతున్నదని 27 గురు భారతప్రజాపక్ష ప్రముఖులు గావించిన ప్రకటనపై లేబరుపార్టీపత్రిక డెయిలీ హెరాల్డు ఇలా వ్యాఖ్యానించింది:

ఎమెరీ దీని విషయమై సంపూర్ణమైన ప్రకటన జేయవలెను. పోయిన సంవత్సరం వచ్చిన క్షామానికి ప్రధాన, ప్రభుత్వం బాధ్యత రాష్ట్రములదేనని చెప్పి, ఆయన తప్పించుకు తిరిగినవిధం బ్రిటిషు మంచి పేరు తెచ్చే పద్ధతికాదు.

ప్రపంచదృష్టిలో బ్రిటన్ స్థితి ప్రస్తుత్వ ఇట్లున్నది: నాజీ దాస్య విముక్త ప్రాంతాలకు సాయపడేటందుకు బ్రిటను సిద్ధపడింది ప్రపంచమంతా ప్రజల ఆహారపుష్టి ప్రమాణాన్ని అధికం జేయడానికి కృషిజేసే నిమిత్తం, నలుగురితో కలసి కృషిజేయడానికి ఒడంబడుకున్నట్లు, హాట్‌స్ప్రింగ్స్ సభలో బ్రిటను ప్రకటించింది ఐనప్పటికీ, బ్రిటను ఆధీనంలోవున్న ఇండియా దేశంలోగల అశేష జనాభా ప్రస్తుతం తిండి చాలకవున్నది గతవర్షం అక్కడ విపరీతక్షామం వచ్చింది మరొక క్షామం వస్తుందేమోనని భయపడుతూ 27 గురు పెద్దలు ఆ దేశీయులు ఒక ప్రకటన జేశారు.

"రాష్ట్రీయ ప్రభుత్వాల విరోధ నెపం వేసి ఎమెరీ పోరాడు లేక ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వంపై నిందవేసినా లాభంలేదు. ఇంతవరకు తామవలంబించిన చర్యలు ఫలప్రదం కాకపోతే, అందుకు బాధ్యులు బ్రిటిషు ప్రభుత్వాధికారులే. తమ కర్తవ్య పాలనం జేసెననీ, జేస్తూ వున్నాడనీ ఎమెరీ నిరూపించుకొనవలసి వున్నది."

## రాయ్‌గారి పై మానసష్టం దావా

### తాతా కంపెనీ చర్య

"వాన్‌గార్డు" పత్రిక బొంబాయి విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: తాతా కంపెనీవారు సర్ ఆర్దెషిర్ దలాల్, సర్. హెచ్. పి. మోడీగారల ద్వారా యం. యన్. రాయ్‌గారి పై 100,000 రూపాయలకు మానసష్టందావా దాఖలు చేశారు. రాయ్‌గారిచే విరచిత "భారత కార్మికవర్గం: యుద్ధానంతర పునర్నిర్మాణం" అనే గ్రంథంలోని కొన్ని భాగములు తాతాకంపెనీవారికి అభ్యంతరకరములై వున్నవట.

భారత పారిశ్రామికులు, కాంగ్రెసు సంస్థ, జపాన్‌తో యుద్ధంలో వీరిద్దరికి మొదలగు అనేక అంశములు ఈ కేసులో చర్చకు రాగలవు.

ఊళ్లో ముచ్చట్లు :

# 'విమాన్' విమానాలు

కాబ్బరిచెట్టు ఎందుకు ఎక్కినావురా? అంటే, మూడగడ్డికోసం ఎక్కుతున్నానని ఒక బుద్ధిశాలి అన్నాడట. ఈమాట ఏ ఆంధ్రుడు ఎప్పుడు అన్నాడో తెలియదు. అసలు, అన్నాడో లేదో అదికూడా అనుమానమే. ఆంధ్రులలో అంతటి అవివేకిగాని అవ్యక్తుడు గాని ఉన్నాడా అని సంశయించవలసివస్తుంది. ఆరీతిగా బుద్ధి గడ్డితిని శుద్ధ అబద్ధం చెప్పగలవాడు ఆంధ్రుడు కాడేమో? గడ్డి అంటే కేవలం గరిక, తుంగ వగైరా మాత్రమే కాకుండా, పశువులకు అక్కరకు వచ్చే మేత ఏదైనా కావచ్చు. పశుగ్రాసము ఏదైనాసరే, గ్రాసముగానే ఎంచుకోవచ్చు భారతంలో ఉద్యోగపర్వంలో ఒకచోట ధర్మరాజులవారే అన్నారు:- "నిరి నాకే లందురు? గ్రాసవాసో దైన్యంబులు వచ్చునా యరయు నీచట్టాలకున్" అని చెప్పేప్పుడు "గ్రాసవాసో దైన్యం" అంటే అర్థం ఏమిటి! గ్రాసం అంటే గడ్డికాదు. గ్రాసం అంటేతిండి అని అన్వయించుకోవాలి. నన్ను ఆశ్రయించుకొనియున్న యీ చుట్టాల కందరికును గ్రాసానికి వస్త్రానికి లేకుండా దైన్యం వచ్చును. గనుక, వారి నందరి రక్షించడం కోసమే నాకు నిరి కావాలి అని ధర్మరాజులవారు అన్నారు. "నిరి నాకు ఏల దురునా? అని లేకపోతే, నా యరయు నీ చట్టాలకున్ అన్నవస్త్ర లోపంబు సంభవించును" అని ధర్మరాజులవారు సమాధానం చెప్పారు. కాబట్టి మనకు కావలసినదికూడా గ్రాసమే అన్నారు. దూడలు తినేదిమాత్రమే గ్రాసం కాదు. మనం తినేదికూడా అటువంటిదే. కాబట్టి ఎన్ని అవస్థలు పడినా, ఎన్ని అరణ్యవాసాలు చేసినా, ఎన్ని అజ్ఞాతవాసాలు చేసినా. ఎటువంటి అవమానాల బారైనా అడ్డమైన గడ్డితినినా, ఎన్నియుద్ధాలు చేసినా, ఆయుద్ధాలలో ధర్మరాజులవారంతటివాడు "ఆశ్వత్థామహతకుంజరః" అనే మొండి అబద్ధమాడినా, ఇదంతా గ్రాసముకోసమే - అడ్డమైనగడ్డితినడం యీగ్రాసంకోసమే. ధర్మరాజులవారు నిజంగానే అబద్ధమాడినాడో అబద్ధంగానే నిజమాడినాడో నిర్ధారణ చెయ్యడంకష్టం - రాజకీయ లౌక్యవ్యవహారప్రపంచంలో "ప్రాణత్రిత్రమానభంగమందుబొంకవచ్చునపుడు పొంద దధిప"అనే సూక్తి నీతి అప్పటికీ యిప్పటికీ వర్తిస్తూనేఉంది

బ్రిటిషువారు మనకు స్వరాజ్యం యివ్వవు అని ఎన్నడైనా అన్నారా? ప్రజాస్వాతంత్ర్యరక్షణార్థమే యీయుద్ధంకూడా చేస్తున్నామని అంటున్నారు. అట్లాంటిక్కు ప్రణాళిక యనెడి మహాప్రబంధమును రూజవెల్టు చర్చిలు పండితులు జంటకవులవలె రచించారు. యుద్ధానంతరం లోకమంతా సుఖిక్షంగా ఉండడంకోసం, అన్నిదేశాల ప్రజలకూ గ్రాసవాసోదైన్యము రాకుండా చేయడంకోసం, యీసంగ్రామం సాగిస్తున్నామని అందులో వ్రాసారు. "స్వస్తిప్రజాభ్యః పరిపాలయన్తాం" అన్నారు. అన్నిదేశాలును ప్రజాస్వాతంత్ర్యం వర్ధిల్లడంకోసమే యీసంగ్రామంచేస్తున్నామని ఆమహాప్రబంధంలో ప్రవచించియున్నారు. అటువంటి అభ్యయహస్తాలు అందులో ఉన్నాయి అట్లాంటిక్ ప్రణాళిక అంటే అట్లాంటిక్ ప్రణాళిక.

కాని, గాంధిమహాత్ము డేమంటున్నాడు? అటువంటి అభ్యయహస్తమే భారతదేశానికి బ్రిటిషువారిని యిస్తున్నాడు. బ్రిటిషువారు యిచ్చారా? యివ్వలేదుసరిగదా, జిన్నాగారు గాంధిగారు కలిసి అడిగితే యిస్తామన్నారు. అట్లాంటిక్కు ప్రణాళికైనా, భారతదేశానికిమాత్రం వర్తిస్తుందనా నొక్కివక్కాణించారా? అదీలేదు.

కయ్యమెందు కయ్యాచేస్తున్నారు? లోకశాంతికోసం అని జవాబు చెప్పడం పరిపాటి అయింది. హిట్లరుకూడా అదేమాట అంటాడు. యుద్ధం అంటేనే మహాసంక్షోభంలోకానికి అది ఘోరమైన అమంగళం, అశాంతి. ఈ అశాంతి మూలంగానే శాంతి వస్తుందని యుద్ధంచేసేవారి సిద్ధాంతం యుద్ధమూలంగా ప్రజలు పేర్చుకునేది ఏమిటి? సాధకంచేసేది ఏమిటి? కత్తులుమారడం, రోషావేశాలతో యుద్ధంలోకి ఉరకడం, నరకడం. ఈవిగ్రహమైన కామక్రోధాదులను రోషావేశాలను వృద్ధిచేసుకుంటూఉంటే మనకు మనశ్శాంతి ఉంటుందా? లోకానికి లోకశాంతి ఉంటుందా? సంసారంలోకి దిగిన కొలదీ మనిషి నిస్సారమైపోతాడు. మోక్షద్వారం దూరమైపోతుంది. సమరావేశంకూడా నిరోధస్తువుపంటిదే. దానివల్ల నిగ్రహం తగ్గిపోతుంది.

ఆత్మనిగ్రహంలేనివారికి ఆయుధనిగ్రహం మాత్రం. ఉంటుందా? ఏ దేశంవారికి ఎంతవరకు తమ రాజ్యరక్షణకోసం ఆయుధబలం అవసరమో అంతవరకే ఆయుధములను యుద్ధసాధనములను నిర్మించుకోవలెననిన్నీ ఇటువంటి ఆయుధనిగ్రహం ఉంటే లోకంలో ఒక దేశంవల్ల ఇంకో దేశానికి యుద్ధభయం లేకుండా ఉండుదుననిన్నీ, ఈ ఆయుధనిగ్రహ విషయంలో అన్నిదేశాలవారు కలిసి ఒక ప్రమాణపత్రిక వ్రాసికొని, ఆ ప్రమాణపత్రికను శిరసావహించి అనుసరించుట శ్రేయస్కరమనిన్నీ, ఈ యుద్ధం రాకపూర్వం రాసినే మాన్యోనాల్డు మున్నగు మహామహులు చాలా ప్రయత్నము చేసారు. ఆయుధనిగ్రహసభలు చేసారు? జర్మనీనికూడా ఆసభలకు ఆహ్వానించారు. జర్మనీకి ఎన్ని నీతులు చెప్పినా, 'వెనుకటిగుణం మేల మాను విరుగా సుమతీ' అన్నట్లయింది. కెయిజరు ముగించినయుద్ధం హిట్లరు ప్రారంభించిన ట్లయింది. ముక్తపదగ్రస్తాలుగ ఈసమరగతి రగడసాగుతోంది. ముందటి పాదం ఏమాటతో ముగించాడో రెండోపాదం ఆమాటతో ప్రారంభించడమే ముక్తపదగ్రస్త మంటాడు. ముక్త అంటే విడిచిపెట్టబడిన, పదం అంటే పదమును, గ్రస్తం అంటే తిరిగి పట్టుకొనబడింది అని అర్థం. కాని గత సంగ్రామం పూర్తి అయ్యేసరికి ఎవరికొకాళ్లు పట్టుకొని జర్మనీ సమాధానపడి సంధి చేసికొని, ఇప్పుడు తిరిగి విడిచిపెట్టిందో, వారి కాళ్లనే తిరిగి పట్టుకొని జర్మనీ సంధి చేసుకోవలసివస్తుంది. విడిచిపెట్టిన, పద అంటే పాదమును గ్రస్తం అంటే తిరిగి పట్టుకొనబడెను అని అర్థం చేసుకోవాలి. కాబట్టి ఈ సమరగతి రగడ, యీవిధంగాకూడా ముక్తపదగ్రస్తమే కావాలి. తదాస్తు!

కాని, ఆయుధనిగ్రహం అనేది ఎంత అవసరమైన విషయమో జర్మనీ గ్రహించలేదు. ఈరోజున జర్మనులు ఉపయోగించే ఆయుధాలకు కూడా నిగ్రహంలేకుండా ఉంది. కోటలమీదవేయవలసిన బాంబులను కోటలు మీద, పేటలమీద, కోటలమీదపేస్తున్నారు. వాళ్ల విమానాలువడిపించేవాళ్లకు బాంబులు ఎక్కడపేయవలెనో తెలియదా? వెర్రివానిచేతి రాయిలాగున బాంబులు ప్రయోగిస్తున్నారా? వైమానికులు వెర్రిగా ప్రయోగాలు చేస్తుంటే, వెర్రితిట్లుగా నిగ్రహం లేని వీరావేశంతో ప్రవర్తిస్తున్నారని అందరూ అంగీకరిస్తారు. ఇప్పుడు ఇంగ్లండుమీదకురచ్చే జర్మను విమానాలుకూడా నిగ్రహంలేకుండానే ఎగురుతున్నాయి. ఈజర్మనువిమానాలను నడిపించే వైమానికులు ఆవిమానాలలో ఉండరు. నడిపించే నాధుడు లేకుండానే అవి ఇంగ్లాండుమీదకు ఎగిరి వస్తున్నాయి. బాంబులతో సహా ఎగిరివచ్చి పట్టణాలమీదను ప్రజలమీదను పడుతున్నాయి. అది ఎక్కడ ఎవరిమీద విరుచుకొనిపడుతుందో ఎవరికీ తెలియదు. నాధుడు లేని అనాథవిమానాలవి. ధవుడులేని విధవవిమానాలతో యీరీతిగా జర్మనులు నిగ్రహంలేని ఆయుధాలతో యుద్ధంచేస్తున్నారు. ఇదంతా ఘోరంగా ఉంది. క్రయిస్తవులోకజగద్గురువైనపోపుగారికి యీఅక్రమం సక్రమంగా విన్నవిస్తే మంచిదని ఒకపార్లమెంటుప్రముఖుడనన్నాడు. విమానాలలోపల మనిషి లేకుండావిమానం ఎగరడం, పగవానిమీద కరగడం అనడంగా ఉంది. నిజమే. కాని ఇంగ్లీషుభాషలో "మాన్" అంటే మనిషి అని అర్థం గనుక "విమాన్" అనే శబ్దానికి మనిషిలేనిది అని ఒక ఆంగ్లో తెలుగుపండితుడు అర్థం చెప్పాడు. విధవ అంటే భర్తలేనిది అని అర్థంచెప్పినట్లుగానే "విమాన్" అంటే "మాన్ లేనిది" అనగా మనిషిలేనిది అని ఆపండితుడు సమన్వయించాడు. కనుక, యీ శత్రువిమానాలు నిజంగా "విమాన్ విమానాలు"గానే ఉన్నాయి. కాని నాధుడులేని యీవిధవ విమానాలు ప్రయోగించడం చూస్తే ఆయుధనిగ్రహం జర్మనులకు పూర

# మునిసిపల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూటు

## ప్రభుత్వపు ఆర్డరువైకౌన్సిలు తీర్మానము

(స్వకీయవిలేఖరి)

బందరు, జూలై 1: మద్రాసు ప్రభుత్వమువారు యం. యస్. 937 ఎడ్యుకేషన్ నెంబరుగల 19-6-44 తేదీ జి. ఓ. లో బందరు మునిసిపల్ కౌన్సిలు వారిని టెక్నికల్ ఇన్‌స్టిట్యూటును మూసివేయాలని పంపినదానిపై నిన్న సాయంకాలము స్థానిక కౌన్సిలుసభ శ్రీ కె. వి. రమణయ్య నాయుడు, చైర్మన్ గారి అధ్యక్షతన సమావేశమై ఈ దిగువ తీర్మానమును తిరస్కరించెను.

తీర్మానము: వర్కుషాపు అద్దెకివ్వబడి నిపుణతతో పనిచేయుచున్నదనియు, అద్దెదారులు ప్రకారము ఇన్‌స్టిట్యూటులోని విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రెయినింగుకు అర్జీతీసుకున్నవారు వర్కుషాపులో అవకాశము లిత్తురని ప్రభుత్వమునకు తెలుపవలెననియు, వర్కుషాపు సరియైన పరిస్థితులలో నున్నందున (Well equipped) స, ఇన్‌స్టిట్యూటులోని కోర్సులన్నింటిలో సరియైన ఇన్‌స్ట్రక్షన్ లిచ్చుటకు వీలగును గాన ప్రభుత్వమువారు తమ ఆర్డరును తిరిగి విచారించవలెననియు, ఇన్‌స్టిట్యూటులో రెండు, మూడు, నాల్గు సంవత్సరముల తరగతి విద్యార్థులున్నవారికి వారి కోర్సులను పూర్తిచేయుదుమని మునిసిపాలిటీ వాగ్దానము చేసినందుగల్లనూ ఇన్‌స్టిట్యూటుపరికరాన్ని మన్ తీసివేయరాదనియు ప్రభుత్వమును కోరవలెనని తీర్మానించబడెను.

## మాతా కస్తూరీబా గాంధిగారిస్మారక చిహ్నానికి

ద్రవ్యమునకు రూ 50/-ల విరాళమును మంజూరుచేసిరి.

సవరణ

జూలై 30 తేదీ నాటి ఆంధ్రపత్రికలో 4వ పేజీ 6వ కాలములో "గ్రామమునసబుకు శిక్ష" అనుశీర్షికలో "పేరుపోరపాటుగా పంపబడినది. రెడ్డివరసిరెడ్డికి 3 నెలలు శిక్ష, 200 రూ జుల్మానా" అని ఉండవలసినదిపోయి- "వెంకటరెడ్డి" అని పడింది. అది మా అదవాని విలేఖరి వ్రాయుచున్నాడు.


వెల్లింగ్టన్

హాంటురోడ్డు: Phone: 2894.

ప్రతిరోజు మ॥ 3-30, సా॥ 6-30 రా॥ 9-30

కొండ గర్భభంగము

ఈ సం॥ ఉత్తమోత్తమ పౌరాణిక చిత్రము



కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.

DENTOXYL TOOTH PASTE

SOLD AT ALL CHEMISTS

THE DENTOXYL CO., Sadar, KARACHI.



పో. బా. 3116 యునైటెడ్ ఏజన్సీస్ బెజవాడ, బొంబాయి. (ఆంధ్రప్రస్థిత్రిక) ట్యూబు 1-కి రు 1/-వంతున అన్నిస్టోరులలో దొరకును.



రాజాస్నో

మొగాయి లేకుండానే ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మొటిమలు తిట్టలనకు దేనాల్చును. పట్టువంటి చిత్రపు మచ్చలను పెంచును.


# సంపాదక లేఖలు

ఆంధ్రపత్రికా సంపాదకులకు,

అయ్యా,

తమ జూన్ 27 వ తేది పత్రికలో సాంబమూర్తి కమిటీసభ్యుల సంచారమును గురించి రిపోర్టు ప్రకటించుటలో కొన్ని అంశములు సరిగాలేనందున వాటిని దిద్దుట అవసరమైనది.

రాయలసీమ క్షామనివారణ నిమిత్తము బొంబాయిలో సామ్మ వసూలుచేసినది బొంబాయి రాయలసీమ క్షామనివారణ సంఘమువారు. వారికి సదరు వసూలు చేయు కార్యక్రమములో కొండ వెంకటప్పయ్యగారు తోడ్పడియుండిరి. కాబట్టి వ్యక్తిగతముగా వెంకటప్పయ్యగారిచే సొమ్ము వసూలుచేయబడినదని వ్రాయుట వాస్తవము కాదు. బొంబాయి కమిటీవారు తాత్కాలిక సహాయము కొంత తాము స్వయముగా చేసి, మరికొంత వెంకటప్పయ్యగారి ద్వారా చేయించియుండిరి.

క్షామబాధితులకు పరిశ్రమల ద్వారా జీవనోపాధిని కల్పించుటకు చిరస్థాయి ప్రణాళిక తయారుచేయుటకై ప్రస్తుతపు కమిటీ ఏర్పాటుచేయబడినది. ఆ విషయము పరిశీలనయందున్నది. ఇప్పటికి ఏవో తీర్మానములు జరిగినట్లు మీ విలేఖరి వ్రాయుట పొరపాటు. మదనపల్లి తాలూకా తుంబళ్లపల్లిలోను, వాయల్పాడు తాలూకా కలగడలోను జరుగవలసిన కార్యక్రమము ఆలోచనయందున్నది. బొంబాయినగరాన్లు యావత్తు క్షామపీడితులకే వినియోగింపవలసి యున్నందున, కాశ్వేటినగరము క్షామపీడిత ప్రాంతములో చేరియుండనందున, కాశ్వేటినగరము కొరకిరపు పరిశ్రమకు బొంబాయి ఫండులోనుంచి ద్రవ్యమిచ్చుటకు అవకాశములేదని చెప్పబడినదిగాని, "కాశ్వేటినగరము కొరకిరపు పరిశ్రమకు సహాయము తోడిసివేయబడినదన్న" మాట సత్యముగాదు.

చావలి నాగేశ్వరరావు.

## ఆంధ్రరాష్ట్ర పోస్టల్ ఎక్స్టా డిపార్టుమెంటు యూనియన్

మనసంఘమును మనము ప్రత్యేకముగా నడపుకొనలేక వెనుకబడి యున్నాము. మనసంఘ స్థితిగతులు మన పుత్రోగ్రత్త కర్మములు, మనకోర్కెలు, ఈడేరవలెనన్నచో మనలోగల సహకారమును పెంపొందింపచేసుకొనవలెను. అట్లు మనము యింతవరకూ పనిచేయుటకు సంఘమునకు ఫండు లేని కారణమునను, చందాలు విరివిగా యిచ్చుటకు మనము శ్రీకర్మమెంటువారి వల్ల పొందు పోతోషికములు బహుస్వల్పమవుటవల్లను వృద్ధిలోకి రాలేకపోవుటలు ముఖ్యకారణము. రాబోవు జూలై నెల 8, 9 తేదీలలో తెనాలిలో జరుగు ఆంధ్రదేశ తపాలావారి 21 వ విశేష మహాసభి జరుగును మనలను అనగా బ్రాంచిపోస్టు మాస్టర్లు, మెయిలు క్యాయర్లు, డెలివరీ రేంజర్లను, వారిలో కలపుకొనవలసి సదరుసంఘ మహాశయులు కృషిచేయుచున్నారు. యిప్పటికే మనలో చాలా మంది సదరుసంఘసభ్యులయి యున్నారు మనము కూడా తప్పక సదరు తెనాలిలో జరుగు మహాజనసభకు హాజరయి సభ్యులుగాచేరి మనమందరము ఏక కంఠమున పనిచేసినగాని మనకనీసపు కోర్కెలు నెరవేరవు. కావున తమ వందనీ మహాజన సభకు విచ్చేయకోరుచున్నాను.

కా. శ్రీ తాపతి రావు,
ప్రెసిడెంటు.

## ఉ॥ వి॥ జిల్లా సాగుసభ

జూలై 28 వ తేదీన శ్రీకాకుళం సబ్ కలక్టరు శ్రీ జే. పేర్, ఐ. సి. యస్. గారి అధ్యక్షతను ఉత్తరవిశాఖ జిల్లాలో యిరిగేషను పనులవిషయమై యొక సభ జరిగెను. సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ సుబ్బారావుగారు తహసీల్దార్లు రైతులు సభ నలంకరించిరి. ఉత్తరవిశాఖ జిల్లా వ్యవసాయాభివృద్ధి పరపతిసంఘం తరఫున శ్రీయుతులు బొంతా అప్పారావు, రొక్కం రామమూర్తి, దంగేటి ముకుందరావుగార్లు ప్రధాన సంపర్కరుగు కొరంబో పనుల నిమిత్తం ప్రభుత్వంవారు ఖర్చుపెట్టిన డబ్బు విషయమై చెప్పుచు యీ కొరంబోపని జరిపినపిదప కర్షంలేక కౌలువలు ప్రవహింపకుండుటచే రైతులకట్టి యుపయోగం లేనందువల్ల యీ సంవత్సరం కొరంబోకై ఖర్చుపెట్టిన సొమ్ము రైతులనుండి వసూలుచేయవలదని చెప్పిరి.

## కృష్ణా జిల్లాలో బస్సుసర్వీసు

బందరు, జూలై 1: కృష్ణాజిల్లాలోని బస్సుసర్వీసుల వారిందర్కు జిల్లాకోర్టు ట్రాఫిక్ బోర్డువారు ఫీటు ఓర్సులవారికే బస్సులు నడుపవలసి వస్తుందనియు, ఇట్టి ఫీటు ఓర్సులకే తీసు, రెండు వరుకోల్సును, కౌవలసిన సామానులను సప్లయి చేయబడునని తెలుపగా జిల్లాలోని బస్సు యజమానులలో గొప్ప అలజడిక్కి, 27-6-44 తేదీన జిల్లాలోని బస్సుల యజమానులందరు సభచేసి జిల్లా బస్సుయజమానుల సంఘ మేర్పరుచుకొనిరి. ప్రస్తుతము జిల్లాలో ఫీటు ఓర్సు ఇద్దరమాత్రమే గలరు.

# కోడూరు హింసకేసు

## ముగ్గురు పోలీసువారు సెషన్సుకు కమిట్ చేయబడిరి

కడప, జూలై 2:—కడపజిల్లా మేజస్ట్రేటు శ్రీయస్. కె. చెట్టూరు గారు నెల్లూరుజిల్లా రాపూరు పోలీసుస్టేషనుకు చెందిన పోలీసు కానిస్టేబిల్స్ ఎ-1, డి రామశింగు, ఎ-2, వి. రాజయ్య, కడప జిల్లా కోడూరు పోలీసుస్టేషనుకు చేరిన ఎ-3, సుబేదార్ హుసేన్ అను ముగ్గురు ముద్దాయిలున్న గత ఫిబ్రవరి 20 తేదీ రాజంపేట తాలూకాకు చేరిన ఉప్పరపల్లెగ్రామ వాస్తవ్యుడగు యానాదిరాముడు అను వానిని వానినుండి నేరము ఒప్పించుకొను సంకల్పముతో రాజుపల్లెగ్రామములో చెంగలరాజు ఇంటిలో అక్రమముగా నిర్బంధించిరనియు, నేరము ఒప్పించుకొను ఉద్దేశముతోనే దెబ్బలుకొట్టియో లేక ఇతరవిధముగానో గాయపరచిరనియు, వానివల్ల యానాదిరాముడు చనిపోగా; ఆ హత్యకు సంబంధించిన సాక్ష్యము బయట రాకుండుటకై వాని శవమును చంగల్‌రాజుగారి బావిలో నడుముకు వాని ఎఱ్ఱపంచనే కట్టివేసిరని విచారింపబడిన సాక్ష్యమువల్ల నిర్ధారణగాను, సంతృప్తిదరముగాను తేలుచున్నదని ఇ॥ పి॥ కోడు, 331, 302, 201 సెక్షన్లక్రింద ఛార్జిపెట్టుచూ క్రి॥ ప్రా॥ కో॥ 213 సెక్షన్ క్రింద కడప సెషన్సుకోర్టుకు విచారణకై కమిట్ చేయుచూ శుక్రవారము ఉత్తరువు చేసిరి.

పబ్లికు ప్రాసిక్యూటరుగారైన శ్రీ టి. యం. శేషాద్రిగారు ప్రాసిక్యూషను జరిపిరి. శ్రీయుతులు, కె. యం. దొరస్వామి అయ్యంగారు, బి. విశ్వనాథయ్యగార్లు ముద్దాయిల పక్షము హాజరైరి.

కడప, జూలై 2: ఈ పట్టణములో బుగ్గరోడ్డు లెవల్ క్రాసింగు దగ్గరనుండి మైదాన ప్రదేశములో నవీన శాస్త్రజ్ఞులపై మృణ్మయ పాత్రలను అయరు చేయు కర్మాగారమునకు కడపజిల్లా కలెక్టరు శ్రీ యస్. కె. చెట్టూర్ గారు ఆనేకమంది పెద్దల సమక్షములో శంకుస్థాపన చేసిరి. (స్వ. వి)

## సాహిత్య సభ

తిరుత్తణి, జూలై 2: నిన్నటి ఉదయము తిరుత్తణి కవి తిరువరుమన నుండెడి కన్యకల ఆరామములో జరిగిన సాహిత్య గోష్ఠిలో "రేడియో సాహిత్యము" అను విషయమును గూర్చి శ్రీ బూదూరు రామానుజులురెడ్డిగారు ఉపన్యసించిరి.

## ప్లీడరువైఅబద్ధపు ఫిర్యాదు

### ఫిర్యాదికి రూ 60 లు జరిమానా

మదనపల్లి, జూలై 1: గాయపఱచినారనీ, దోచుకపోయినారనీ మొదలైన నేరాలు మోపుతూ మదనపల్లి ప్లీడర్ శ్రీ హెచ్. దూర్వాసరావు, ఆంధ్రమహాసభకు చేసిన శ్రీ టి. బి. సుబ్బరావు యింకా యిరువురిపైన అబద్ధపు ఫిర్యాదు చేసినాడని పెద్దతిప్పసముద్రం హెచ్. ఇమాంసాహేబు విషయంలో ఋజువు అయినందున సబ్ మేజస్ట్రేటుగారు అతనికి రు 60 ల జరిమానా తప్పనిచో 8 నాళాలు ఖైదు శిక్షను విధించుచు తీర్పుచెప్పిరి. స్వ. వి.

## బందరులో బియ్యపుస్టాకు

(స్వకీయ విలేఖరి)

బందరు, జూలై 1: బందరులో బియ్యపు రేషనింగు సప్లయికి మూడు చోట్ల బియ్యపు డిపోలు అనగా మూడు మిల్లులు కలవు. గత 15 దినములనుండి ఈ మిల్లులకు ధాన్యము సప్లయిలేనందున, పట్టణములో గల యితర బియ్యపు మిల్లులవారు గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసరుగారి ఆర్డరుకు తగురీతి చేసిన స్టాకులనుండి పై మూడుమిల్లులకు స్టాకుల సప్లయి చేయబడుచున్నవి. యీ బియ్యమే మిల్లరరేషనింగు డిపోలకు నివ్వబడుచున్నవి. ఈ రకపు బియ్యములో 8 యూనిట్సులేక రెండు శేర్లకు ఒక యూనిటు లేక పావుశేరు మట్టి గడ్డల క్రిందను, కర్రలు, నూకతాలుక్రిందను సప్లయగుచున్నది. ఈ రకపు బియ్యము స్టాకులు కూడ యిప్పటినుండి రెండు వారములకు తక్కువగనె సప్లయికి సరిపడునని ప్రొత్తగా ధాన్యమును మిల్లర్సకు సప్లయిచేసినప్పటికి రెండువారముల తర్వాత పట్టణములో బియ్యము లేక ప్రజలు యిబ్బందిపడాల్సి వస్తుందని ఆధారముగల వార్త తెలియుచున్నది.

## అధికలాభదట్టముకొరకు శిక్ష

రాజర్లపాడు చేటలోని గొడవర్తి సత్యనారాయణ యను వీగస్లు వర్తకుడు మిల్సు కేపీక్టలు వీగోట్టుపెట్టి అల్లం జాలుల విక్రయించుటలోనే దానని ఆరు అణాలకు అమ్మి అధికలాభములు పట్టుచున్నందున సేరము చేసెనని, కలెక్టరు సప్లయిల్ ఆఫీసరు గారైన శ్రీ, సి. బి. సైమన్ గారు రూ 100/- లజుల్మానా విధించుచూ నిన్న తీర్పుచెప్పిరి. ముద్దాయి తీర్పుచెప్పిన వెంటనే కోర్టులో జుల్మానా చెల్లించెను.

# కస్తూరిబా స్మారకనిధి

## తిరుత్తని తాలూకా స్మారక సంఘ స్థాపనము

తిరుత్తని, జూలై 2: శ్రీమతి కస్తూరీబాయి గాంధిగారి స్మారకనిధి వసూళ్లనిమిత్తము కార్యక్రమములు సాగించుటకు గాను, చిత్తూరుజిల్లా సంఘము వారి ఆదేశానుసారము నిన్న సాయంత్రము 5 గంటలకు తిరుత్తని తాలూకా ప్రముఖుల సమావేశము శ్రీయుతులు డి. మునిరత్నం నాయుడుగారి యాజమాన్యమున జరిగినది సభలో కార్యనిర్వాహణమునకుగాను తాలూకాసంఘ మొకటి స్థాపింపబడినది.

శ్రీ డి. మునిరత్నం నాయుడుగారు అధ్యక్షులు. శ్రీయుతులు యం. దొరకణ్ణు, ఎం. ఎల్. కె; పి. రాఘవులునాయుడు, వేమన వెంకటానలు నాయుడు, పి. గోపాలరెడ్డిగారు, పి. సంజీవరాజుగారలు ఉపాధ్యక్షులు. శ్రీ వి. కె కృష్ణమాచారిగారు కార్యదర్శి శ్రీ యం. కుప్పస్వామి మొదలియారుగారు సహాయ కార్యదర్శి శ్రీ యం. జయరామశెట్టిగారు. కోశాధికారి. శ్రీయుతులు వి. సుబ్బానాయుడు, యం. దొరస్వామిరెడ్డి, పి. వేణుగోపాలరెడ్డి, యం. పుల్లనునాయుడు, కె నరసరాజు, యస్. రాష్ట్రలింగం నాయుడు. కె పి. వెంకట్రాజు, యం. లక్ష్మయ్యనాయుడు, యం. నాగస్వామినాయుడు, యం, సుబ్బాయపిళ్లై, ఆర్. రత్నసింగు, వి. సుబ్రహ్మణ్యస్వామినాయుడు. సి. ఆర్. రాఘవశెట్టి, పి రామానాయుడు, పి. నంబెరుమాళ్లు శెట్టి, వేమా సుబ్బాయశెట్టి డి. రామలింగారెడ్డి, వి. దొరస్వామిశెట్టి, ఎ. అబ్బాస్ సాహెబు, యం. మునిరత్నం శెట్టి, యస్. మురుగేశరెడ్డి. ఇ. నారాయణాచారి, సి. మాణిక్యనాడారుగార్లు కార్యనిర్వాహకసభ్యులు.

ఈ సభ్యులగ్రహముతో 10 తేది ప్రథమ సమావేశమును జరిపి వసూళ్ళ కార్యక్రమ మారంభింపవలసినట్లు తీర్మానింపబడినది.

## వాయల్పాడు తాలూకా కమిట్ ఎన్నిక

చిత్తూరు జిల్లా, వాయల్‌పాడు తాలూకా, కలికిరిలో జూలై 30 తేదీ గాడుయస్. భాస్కరరెడ్డిగారి అధ్యక్షతన తాలూకా మహాశయుల సమావేశము జరిగెను. టి. యస్. రామకృష్ణారెడ్డి యం యల్. ఏ, సి. రామిరెడ్డిగార్లు యీ నిధి విషయము గురించి విమర్శించి చెప్పిరి. ఈ క్రింద కనపరచిన అగ్రగణ్యులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి సంఘ సభ్యులు తాలూకా కమిటీగా యెన్నుకొనబడిరి.

ఈ సభవారు సకాలములో, యీ తాలూకాలో అయిదువేల రూపాయలకు తక్కువ లేకుండ వసూలు చేయులాగు తీర్మానించబడెను. ఈ సమావేశములోనే సుమారు వెయ్యిరూపాయలు పైనిధికి చందాలు వసూలయ్యెను.

వాయల్‌పాడు తాలూకా స్మారకనిధి కార్యసంఘము: అధ్యక్షులు:-వి. వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షులు:- జొన్నగడ్డ రామచంద్రయ్య, ఆర్ నరసింహారెడ్డి, కార్యదర్శి:- నల్లారి రామచంద్రారెడ్డి, కోశాధికారి:-పి. నరసింహయ్య,

తాలూకా సంఘసభ్యులు:— నల్లారి వెంకట నారాయణరెడ్డి, జి శ్రీరామరెడ్డి, పి. పాపిరెడ్డి, ఆర్ సహదేవరెడ్డి, పి. వీరరాఘవులుశెట్టి, బి. రాఘవరెడ్డి, గల్లా వెంకటయ్య, పైరిశెట్టి వెంకటస్వామిశెట్టి, వి. దొండా సాహెబు, తర్జీలు శ్రీనివాసులశెట్టి, సి. బి రామస్వామిరెడ్డి, సంకల వెంకటప్ప, వారణాశి చంద్రశేఖరరెడ్డి, బాల గంగాధరరెడ్డి, కె. నరసింహులుశెట్టి టి. తిమ్మారెడ్డి, కె. ముకస్వామిరెడ్డి, యస్. గరుడారెడ్డి, టి. నరసింహారెడ్డి, జనాబ్. గాలిపేటి పుకేరు సాహెబు, ముప్పల రామస్వామిశెట్టి, కె. బి. రామచంద్రా రెడ్డిగార్లు. (ఉ. వి)

## కొరిటాల ప్రకాశరావుగారి విడుదల

తెనాలి, జులై 1: ఈ తాలూకా పాపర్రు వాస్తవ్యులు శ్రీ కొరిటాల ప్రకాశరావుగారు జామీనుపై విడుదల గావబడిరి. వీరిపై తెనాలితాలూకా పోలీసువారు, ఇంటరన్ మెంటు ఆర్డరును ఉల్లంఘించినారని, అడిషనల్ స్పెషల్ మేజస్ట్రేటు గారివద్ద కేసు దాఖలు చేసిరి. జూలై 10వ తేది నాటికి వాయిదా విచారణ నిమిత్తం వేయబడినది.

కీ॥ శే॥ అబ్బరాజు జానకిరామయ్యగారు

తెనాలి, జులై 1: స్థానిక తాలూకా హైస్కూలు తెలుగు పండితులును, జాతీయాభిమానులు నగు ఉభయభాషా ప్రవీణ అబ్బరాజు జానకిరామయ్యగారు నిండు జబ్బుచే మృతినొందినారు.

## తెనాలి కోవాపరేటివ్ పాలసొసైటి

తెనాలి, జులై 1: స్థానిక కోవాపరేటివ్ మిల్కు సొసైటీ కార్యదర్శిపు, పెన్నికలు జరిగి శ్రీ మోటుపల్లి బాబూరావుగారు అధ్యక్షులగను శ్రీ నన్నపనేని సోమయ్య చౌదరిగారు ప్రధాన కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

# అర్కాలోయ

## మద్రాసుప్రభుత్వస్కీము వివరాలు

బెజవాడ, జులై 2: మద్రాసుప్రభుత్వం జయపూర్ సంస్థానం నుండి అర్కాలోయను కొనినట్లు 1 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటింపబడినది. ప్రభుత్వం వారు ఆ లోయ విషయమై తయారు చేసిన స్కీము వివరాలు కొన్ని ఇపుడు లభించుచున్నవి.

అర్కాలోయ విశాఖపట్టణము జిల్లా పరిసరాన్నున్న జయపురం సంస్థానమున నున్నది. మలేరియానివారణోపాయము పూర్తికాగానే కాలనైజేషను ప్రణాళిక క్రింద రైతులకు వ్యవసాయము నిమిత్తము యీయబడును. అక్కడ అనాదిగుండి ఉన్నటువంటి కొండజాతులవారి భూమి మీద వున్నటువంటి కుడివరము హక్కులన్నియూ మన ప్రభుత్వమువారు పాటించెదరు. వలసకు ముందు ఆ ప్రాంతమందున్న కొండజాతులవారికి ప్రాముఖ్యత ఈయబడును. తరువాత ఆ ప్రాంతమునకు వలసపోయే రైతులకు అన్ని సదుపాయములు కల్పించబడును. ఈ కాలనియొక్క ఆజమాయిషీ అంతా మద్రాసువారి ఏజెంటుగా (విశాఖపట్నం కలెక్టరు) అధ్యక్షతన క్రింద ఉండును.

అప్పుడే పి. డబ్ల్యు. డి. శాఖవారు, ఆరోగ్యశాఖవారు, వ్యవసాయశాఖవారు ఆప్రాంతం వాసయోగ్యము చేయుటకు ప్రయత్నిస్తున్నారు. ఈసంవత్సరము నుండి బంగాళాదుంపలు, తెల్లవారి కుపయోగపడే కూరలు పండించుటకేర్పాట్లు చేస్తున్నారు. ఈపంటనంతయూ యద్ధమయ్యేవరకూ మిలిటరీవారే ఉపయోగించుకొందురు.

ఈప్రయత్నములన్నియూ విజయవంతముగా నుండిన విశాఖపట్నము జిల్లాలో నుండిన మన్యప్రదేశమంతయూ వాసయోగ్యంగా చేయబడును.

## గుంటూరు శ్రీరామమోహనాయుర్వేద కళాశాల

ఈ కళాశాల యీ సంవత్సరము జులై 4 వ తేదిన మరల ప్రారంభింపబడి జులై 15 వ తేదినుండి యీ కళాశాలయందు ఆంధ్ర యూనివర్సిటీలో నూతనముగా ఆచరణలోనికి రానున్న ఆయుర్వేద విద్యా ప్రవీణ ప్రవేశ పరీక్షానుగుణ్యముగ ఈ విద్యార్థులను తయారుచేయ ప్రారంభింతురు, అని కాలేజి ప్రిన్సిపాలు గారు వ్రాయుచున్నారు.

కీ॥ శే॥ దామెర వెంకటరంగారావు

పోండేట జూలై 2:—జిల్లా ముస్సబు డి. సూర్యనారాయణస్వామిగారి తండ్రి దామెర వెంకటరంగారావుగారు కొడికాలానంతరం అస్వస్థతగావుండి మరణించిరి (ఉ. వి)

## విజయనగరం తోళ్లపనివారల సంఘపు ఎన్నికలు

ఊరిలోయున్న 16 గుదాములలో 14 గుదాములనుండి 30 మంది ప్రతినిధులు సమావేశమై ఈ క్రిందివారిని కార్యవర్గముగ ఎన్నుకోవడమైనది:—

శ్రీ పొడవాడ రామస్వామి అధ్యక్షులు, నాకల అప్పలస్వామి ఉపాధ్యక్షులు, అంబళ్ల సూర్యారావు ప్రధాన కార్యదర్శి, శీయాదుల అప్పలస్వామి సహాయ కార్యదర్శి, పీరు గాక మరి 5 గురిని కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకోవడమైనది.

## క్షామ నివారణ కేంద్రంకేసులు

ఆదవాని, జూలై 1: నిన్న ఆదవాని స్పెషల్ ఫస్టుక్లాసు మేస్ట్రేటు గారి కోర్టులో శ్రీ కె. కేశవరావుగారు ఈక్రింది కేసులలో ఈ విధముగా తీర్పులుచెప్పిరి:

రంగనాథాచార్యులు-వర్క్ ఏజెంటు మురుగయ్య మేస్త్రీ-అమీర్ అలీ మరికొందరు కోలార్గర్లపైన వచ్చిన కేసులలో అందరు ప్రతివాదులను డిస్‌చార్జి చేసిరి 2/44 లో వర్క్ ఏజెంటు మురుగయ్య, వాటర్ మేస్త్రీ నారాయణరావుగార్లపైన వచ్చినకేసు డిస్‌చార్జి అయినది.

సి. సి. 17/44 సి. సి. 8/44 ఈరెండు కేసులలో ప్రతివాదిగావున్న పురుకుంటప్ప, నారాయణరెడ్డి గార్లకు వరుసగా 417 ఎ 409 ఐ. పి. సి. సెక్షన్లక్రింద 6 నెలలు కఠినశిక్ష, 50 రూపాయలు జుల్మానా విధింపబడెను.

## వర్తకులకు శిక్షలు

బెజవాడలో పెక్కిట్టయిలు కంట్రోలు ఆఫీసరు 23 వ తేదీ మారుటూరు బసవయ్య అను బోరు వస్త్రవ్యాపారస్తునివద్ద అధిక ధరలకు దొంగవ్యాపారం చేయువారందరి జాబితాను జప్తుచేసిరనియు,

వేణుగోపాల రాధాకృష్ణ రైసుమిల్సునందు 80 బస్తాలు బియ్యం మూడుసార్లు పాలిషుచేసినవని పోలీసువారు భక్తవరచు కొనిరనియు బెజవాడ ఆహారసంఘ కార్యదర్శి టి. వెంకటేశ్వరరావుగారు వ్రాస్తున్నారు.


4-7-44 Telegram Address:— "DOVE MARR" ఫ్యాక్టరీ:— తిరుచినాపల్లి.

పావురంమార్కు వజ్రములు




నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.

కోరినవారికి క్యాటలాగు ఉచితము.

జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,

మరాపువ్యాపారము,

బిగ్ బజారు, : : తిరుచినాపల్లి.






ప్రతిపనిముట్లు అంగడియు గర్వించునవి

"లెస్లీ" పనిముట్లు

ఫ్యాక్టరీ పనివారును, ఇతర యంత్రపుపని వారును "లెస్లీ"పనిముట్లు నుపయోగింపనిచ్చినప్పుడు తమ పనిని ఎక్కువ ఉత్సాహముగను, గర్వముగను చేసెదరని తెలియును. శాస్త్రోక్తముగు నీ పనిముట్లు అతిప్రమాణముగ తయారుచేయబడుటచే వాటిని పనిచేయుటలో నిశ్చయముగ శ్రమ తక్కువ కావలెను. పని తొందరగా జరుగును.

"లెస్లీ"పనిముట్లలో అన్నిరకముల సమ్మెటలు. సుత్తులు, బరమాలు, పటకారులు. చేతి రంపములు. పెద్దరంపములు. గుండ్రరంపములు. గొడ్డళ్లు. పెద్దపాలులు. చిన్నపాలులు అన్ని రకముల నేద్యపుపనిముట్లును కలవు. అవి శ్రేష్ఠమైన ఉక్కులో మంచిరంపరుగ తయారు చేయబడినవి.

డబ్ల్యు. లెస్లీ అండ్ కో. (పంజాబ్) లిమిటెడ్,

మెయిన్, లాహోర్; ఫోర్టు, బొంబాయి; క్లైవుస్ట్రీటు, కలకత్తా; కన్నాట్‌సర్కస్, న్యూఢిల్లీ; మారియట్‌రోడ్, కరాచి.



వేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి జ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీభాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి రచి రచించినారు. దళసరికాగితాలు. కాలికో బైండు రు 6-0-0 ముందే పంపి రైలుట్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తకం పంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.



నాన్‌కో

రబ్బర్ వర్క్స్, కోయంబత్తూరు.

ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.

మీ పైర్లు, కాన్వాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్‌కో రబ్బర్ వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.



కాంగ్రెసు చరిత్ర

అఖిలభారత జాతీయ కాంగ్రెసుమహాసభ పుట్టినదాది మొన్నమొన్నటివరకును జరిగిన విశేషములన్నియు యాదాతథ్యముండ సులభసుందరశైలిలో బహు చక్కగా కూర్చబడిన ఈ అపూర్వగ్రంథమును ప్రతి జాతీయవాదియు తప్పక చదివితీరవలెను. విషయమా. రమ్మని కాంగ్రెసుచరిత్ర: రచనయా, సుప్రసిద్ధనాయకులు శ్రీ డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారిది: ఇక గ్రంథగౌరవమును గురించి చెయినూట చేల? కొలదిప్రతులు మాత్రమే మిగిలివున్నవి. కావలసినవారు త్వరపడకపోయినచో ఆశాభంగము తప్పదు.

వెల 4 రూపాయలు. ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము.

ఆంధ్ర గ్రంథమాల: తపాలా నెం 212: మద్రాసు.



పండితారాధ్యచరిత్ర

ద్విపదవాఙ్మయములో అద్వితీయమైన ప్రసిద్ధిగడించినది పాల్కురికి సోమనాథుని పండితారాధ్యచరిత్ర. జానుతెనుగుసౌందర్యమున కిది అటపట్టు. అటువంటి ఉత్తమ గ్రంథమునకు నిర్దుష్టమయిన ప్రచురణ మా 'పండితారాధ్యచరిత్ర.' మూలకుందలి విశేషములను, గ్రంథవైశిష్ట్యమును, కవిజీవితగాథలను కూలంకషముగా సమీక్షించి శ్రీ డా॥ చిలుకూరి నారాయణరావుగారు బహు శ్రమపడి వ్రాసిన బృహత్టీకతో మా ప్రచురణ ప్రత్యేకత్వమును ఇనుమడింపజేయుచున్నది. పండితారాధ్యచరిత్రకు ఇటువంటి ఉత్తమోత్తమప్రచురణ 'నభూతో నభవిష్యతి.' నేడే ఒక కాపీ తెప్పించుకొని, చూచి, చదివి, జానుతెనుగు నుడికారములను, పలుకుబళ్లను, సౌందర్యమును గ్రహింపుడు.

చక్కని క్యాలికో బైండు. ప్యాకింగు పోస్టేజితో సహా వెల రూ. 6-4-0

ఆంధ్ర గ్రంథమాల: తపాలా నెం 212: మద్రాసు

# భారత దేశానికొక కేంద్ర పురావస్తు శాల

## డా॥ వీలరుగారి సూచనలు

మద్రాసు, జూలై 2: ఇండియా ప్రభుత్వపు పురావస్తుశాఖ, డైరక్టరు జనరలగు డా॥ ఆర్. ఇ. మార్టిమరు వీలరుగారు అసోసియేటెడ్ ప్రతినిధితో యిట్లు చెప్పిరి:

భారతదేశంలో ఒక కేంద్ర పురావస్తు చిత్రశాల యేర్పాటు చేయవలసి యున్నది. విశ్వవిద్యాలయములలో చాలామంది పండితులు పురాతన శాసనములను పరిశోధిస్తూ చాలా పురావస్తు శిల్ప చిత్రములను పరిశోధిస్తున్నారు. ఇండియా ప్రభుత్వము వారు పురావస్తు శాసన పరిశోధక శాఖను ఏర్పరచి నిర్వహిస్తున్నారు. కాగా, విశ్వవిద్యాలయ పండితులకును, ప్రభుత్వ వ్యవహార శాఖాధికారులకును సాహచర్యము సమాశ్రయము కలుగజేయవలసియున్నది. వీరుగాక కొందరు పండితులు కూడా ప్రాచీన చరిత్రాధారములను శాసనములను పరిశోధిస్తూ కృషి చేస్తున్నారు. వీరితో కూడా కొంత స్నేహితసంబంధం ఏర్పడవలెను. తక్షశిలానగరమందు పూర్వశిల్ప పూర్వ శాసన పరిశోధన శాస్త్ర విద్యాలయ మొకటి అక్టోబరు నెలనందియు పనిప్రారంభించును. ఈ విద్యాలయములో శిక్షణ పొందినవారికి ప్రభుత్వము వారి పురావస్తు పరిశోధక శాఖలో మంచి ఉద్యోగములు లభించుటకు అవకాశములు కలవు. అందుకొరకు మాత్రమేగాక, పండితులైనవారు యీ శాసన పరిశోధన శాస్త్రములోనుంచి శిక్షణపొందగోరినయెడల ఆ విద్యాలయములో శిక్షణపొందుట మంచిది. ఇంగ్లాండులో ఇటీవల సంవత్సరాలలో శాసనములను పరిశోధించుటలో అనేక క్రొత్త పద్ధతులు కనిపెట్టబడెను. ఈ క్రొత్త పద్ధతులను భారతీయులకు కూడా నేర్పుటకు అవకాశములు కల్పించవలెను.

మదరాసు వస్త్రవ్యాపారపు సమస్థాల సంఘపక్షాన ఎం. రాధాకృష్ణపిళ్లగారి అధ్యక్షతను గతవారం జరిగినపుడు సమస్థాలు అక్షరజ్ఞానం సంపాదించుటకు వయోజన విద్యాసంస్థ స్థాపించవలెనియు, ఎక్కువమంది సభ్యులు చేరవలెనియు తీర్మానించబడెను.

### చిల్లరవస్త్ర వ్యాపారస్తుల యిక్కట్టులు

మదరాసు చిల్లరవస్త్ర వ్యాపారస్తుల సంఘ ప్రతినిధులు చెస్టయిలు కమిషనరని 29 తేదీన్నుంచి, సరకు తమకు విరివిగ లభించుటలేదనియు, చెలుబడికానివారు సరకు కొంతకొంతే గానిమించి సరకు పోయి వ్యాపారస్తులు తప్పుకొన్నారనియు, చేతిగ్గల సరకు గూడ లభించకున్నదనియు, బొంబాయిలో భుక్తపరచుకొన్న సరకు ఏదేని సంఘద్వారా విక్రయానికి వర్తకులకు పంచిపెట్టవలెనియు పోషవ్యాపారం చిల్లర వ్యాపారం లైసెన్సులు చేయవేయ నుండాలి కాని బజారికే యివ్వరాదనియు చెప్పిరి.

### శ్రీ బి. సేన్‌గుప్తరాక

మద్రాసు, జూలై 3:— యుద్ధ సైప్లయ్ మేనేజింగు డైరెక్టరు శ్రీ బి. సేన్‌గుప్తగారు బొంబాయినుంచి నేడు మద్రాసు విచ్చేసినారు. సుమారు రెండు వారంరోజులు మద్రాసులో వుంటారు.

### కస్తూరిబా బాగాధీ బందరపుర పాఠకుల విరాళం

మచిలీపట్టం, జూలై 2:— శ్రీ కస్తూరిబా స్మారక నిధికి మచిలీపట్టం పురవాలక సంఘంవారు రు 50 లు విరాళముగా మంజూరుచేశారు.

### ఉద్యోగుల మార్పు

మదరాసు పబ్లికు సర్వీసు కమిషను అధ్యక్షులును సర్ జాను హాలుగారు ఆగస్టు 1 నుండి నెలరోజులు సెలవు ఒసంగబడిరి. వారిస్థానే దివంగతాచారిగారు అధ్యక్షులగను, రావు బహదూర్ పి. కె. జ్ఞానసుందర మదలియారుగారు సభ్యులుగాను పని చేయుచుందురు. అసిస్టెంటు సెక్రటరీ కార్యదర్శిగను, సూపర్నెంటు అసిస్టెంటు సెక్రటరీగ మార్చబడిరి.

మ. మెహిదీ ఉద్దీన్ ఖాసిగారు, స్పెషలు డిప్టీ కలెక్టరు తూ. గో. దా వరి జిల్లా లేమనిసు ఆఫీసరుగ నియమింపబడిరి.

ఎస్. సీతారామ పాత్రుడుగారు గుంటూరులో వ్యవసాయ శాఖ డిప్టీ డైరెక్టరుగ నియమింపబడిరి. అక్కడున్న వై. జి. కృష్ణరావునాయుడుగారు సెలవుతీసుకొనిరి.

మదరాసు మ్యూజియమునకు క్రొత్తగ 5 కంచు విగ్రహాలు చోళ, కాలము నాటివి, (నటేశ, పార్వతి 3, సుబ్రహ్మణ్యం, గణేశ) తంజావూరు జిల్లాలో తెప్పించబడినవి. ఇవిగాక మరి కొన్ని క్రొత్త పురాతన వస్తువులు సేకరించబడినవి.



ఆంజమోచీరంలో మందుగుండు సామగ్రి దింపుతున్న దృశ్యం

# పెరియారు జలపాత విద్యుదుత్పత్తి

## తిరువాన్కూరు సంస్థానం మద్రాసుప్రభుత్వం ఒడంబడిక

మదరాసు, జూలై 2:—తిరువాన్కూరు సంస్థానం-పరిహద్దులలో ఉన్న పెరియారు అనే నదికి మద్రాసు ప్రభుత్వమువారొక ఆనకట్టను నిర్మించుకొని, యీ ఆనకట్ట మూలంగా నిల్వచేసిన నీరును పెరియారు నదీ ప్రాంతములోని కొన్ని భూములకు పట్టయిచెసి, ఆ మెకభూములను సాగుచేసికొనుటకై మద్రాసు గవర్నమెంటుకు కొన్ని హక్కులను అధికారముల నొసంగుచు పెట్టుసంవత్సరములవరకు వ్యాపించిన ఒక లంబాకవులును తిరువాన్కూరు సంస్థానమువారు మద్రాసు ప్రభుత్వమునకు చాలా ఏండ్లక్రిందట వ్రాసియిచ్చారు. ఈ నదీజలమును వ్యవసాయార్థం వినియోగించుకొనుటకొరకై కవులు వ్రాసియిచ్చినప్పటికీ, అచల జలపాత విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసికొనే అధికారముకూడా తిరువాన్కూరు సంస్థానమునకు ఉన్నదాలేదా అను ధర్మసందేహం కలిగింది. ఈ వివాదమును ఒక మధ్యవర్తిత్వవిచారణాధికారులు పరిశీలించి విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసికొనే అధికారమును తిరువాన్కూరు సంస్థానమువారు ఆకవులు ద్వారా వ్రాసియివ్వలేదని తీర్పుచెప్పబడెను.

అటుపిమ్మట ఆ నదీ జలపాతమువ్వారా ఉభయప్రభుత్వములున్నూ జాయింటుగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసి ఉభయులు ఆ విద్యుచ్ఛక్తిని వినియోగించుకొనుటకు సమయమై సంప్రదింపులు జరిగినవి. ఈ జలపాత విద్యుదుత్పత్తికై పూనుకొని పని సాగించునప్పుడు, కొద్దిమంది కొండల మీద నీరు నిల్వచేయవలసిన సందర్భన కొకటి కూడా ఏర్పడుచున్నది.

ఈ విషయమై తిరువాన్కూరు సంస్థానం తరపున తిరువాన్కూరు దివానుగారు సర్. సి. పి. రామస్వామి అయ్యరుగారును, మద్రాసు ప్రభుత్వం తరపున సర్ యస్. వి. రామమూర్తిగారును కలిసి సన్నటిదినం సమాలోచన చేసిరి. ఉభయ ప్రభుత్వముల ఇంజనీర్లు హాజరైరి. ఉభయులకు సలహాదారైన సర్. హెన్రీహాడ్డుగారు కూడా హాజరైరి ఈ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ల సమాలోచన మండలి యొకటి నియమింపబడినది. వీరు 6 మాసాలలో ఒక నివేదికను యీ విద్యుత్పత్తి సాధ్యాసాధ్యములను గూర్చి తయారుచేసి ఉభయ ప్రభుత్వములకు సమర్పించవలసినదిగా నిర్ణయింపబడెను.

నిన్నటి సంప్రతింపులవల్ల యీ వ్యవహారంలో ప్రగతిమాంకము పూర్తియైనది.

ఈ విషయమై మద్రాసు ప్రభుత్వం తిరువాన్కూరు ప్రభుత్వం కలిసి జాయింటు ప్రకటనచేసెను.

### కురుగోడు చెరువు మరమ్మత్తు

బళ్లారిజిల్లాలో కురుగోడు గ్రామమందు గట్టుతెగిన వల్లప్పచెరువు మరమ్మత్తునకు ప్రభుత్వంవారు రూ 41000 ఖర్చు మంజూరు చేసిరి.

# ఉలుబేరియాలో అగ్నిప్రమాదము

## 52 మరణములు

కలకత్తా, జూలై 2: నిన్న కలకత్తాకు 20 మైళ్ల దూరమునున్న ఉలుబేరియాలో అగ్నిప్రమాదము కలుగుటవల్ల చనిపోయిన వారిసంఖ్య 52 కు పెరిగినది. దాదాపు 18 మంది యింకను ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు. కొంత పెట్రోలు అంటుకొనుటవల్ల ఈ అగ్నిప్రమాదము సంభవించెను. ఘటలు దాదాపు డజను యింట్లకు వ్యాపించెను కలకత్తానుండి ఫైర్ ఇంజనులువచ్చి మంటలను చల్లార్చెను. నష్టపడిన ప్రజలకు సహాయము చేయుటకు అధికారులు, స్థానికనాయకులు తోడ్పడిరి

అ. ప్రె.

# మిలిటరీ 'ఎయిర్‌రైడ్ సర్వీసు' శాఖ

దక్షిణదేశంలో ఒకచోట, ప్రపంచంలో మరియే సైన్యంలోనూ లేని ఒక రకమైన దళంవుంది ఇదియే మిలిటరీ ఎయిర్‌రైడ్ సర్వీసుదళం. ఇంతకుముందు ఏ. ఆర్. పి. ఫయిర్ శాఖలలో అనుభవజ్ఞులైన ఉద్యోగులు ఇకిరులు ఈదళంలోవుంటారు. శత్రుపరాజయంవల్ల పశ్చిమదిశనుంచి శత్రువుల భయం ఇప్పుడేమీలేదు. కనుక ఆ ప్రాంతంలో ఎ. ఆర్. పి. శిక్షణపొందినవారి శక్తిసామర్థ్యాలను వృథాకాకుండా ఇటువంటి అనుభవజ్ఞులనందనీ ఏ. ఆర్. పి. దళములుగా ఏర్పరచి పునరాక్రమిత దేశాలలో విరిశక్తి నెక్కువగా ఉపయోగించి ప్రజోపయోగ కార్యాలకొరకు నియోగిస్తున్నారు.

"శత్రువు క్రిందటి రాత్రి, మహాబలముతో, రీచ్‌పైకి వచ్చాడు. 257 శత్రు విమానాలు పడకొట్టాము. మన పట్టణం ఒకటి మాయమైపోయింది." అని ఒక జర్మనీ విమర్శకుని ప్రకటన మనకు తెలుసు. ఇటువంటి ప్రమాదాల సమయంలో సహాయం చేసి, శత్రుబాధనుంచి, ఈ దళాలు రక్షిస్తాయి.

ఇక ముందు ఈ దళాలు, 'ఇండియన్ ఇంజనీరుదళము' లనీ, అందులో వారు సిపాయీ బదులు 'సాపర్సు' అని పిలువబడతారు వీరికి ఆయుధాలు కూడా ఉన్నారు. బర్మా మొదలైన దేశాలలో పునరాక్రమిత ప్రదేశాలను వీరు, ఎక్కువ సహాయం చేస్తారు. వీరియొక్క సేవాపరాయణత, శక్తిసామర్థ్యాలు, ముఖ్యాశయకత ఇదివరకే గుర్తించబడి, పొగడ్తలందింది. నాకాశ్రయులపట్టన, వచ్చే, హాస్పిటలు ఓడలలోనూ, బోయే హాస్పిటలు రైళ్లలోనూ, గాయాలు పొందినవారు, రోగిష్టులు అయిన వారి కమోఘమైన సహాయముచేశారు. వీరుచేసిన ఇటువంటి సత్కార్యాలు, ఇంకా అనేకం ఉన్నాయి. వీటిని బట్టి వీరి ఆవశ్యకతను గ్రహించవచ్చు.

ఒ. వి.

# భారతసైనికుల విద్యాభ్యాసం

రాయల్ నౌకాదళంలో పనిచేస్తున్న, భారత సైనికులు, ఓడలోవున్నా, నేల మీదవున్నా, జీతాలు లేకుండా విద్యాభ్యాసం చేస్తున్నారు. యూనివర్సిటీలలోని ఇంటరు మీడియేటు, మెట్రిక్యులేషను క్లాసుల స్టాండర్డువరకూ, వీరికి విద్య నేర్పుతారు.

యుద్ధారంభానికి ముందు రాయల్ నౌకాదళంలో 12 మంది ఉపాధ్యాయులు మాత్రం ఉండేవారు. ఇప్పుడు 200 మంది ఉపాధ్యాయులున్నారు. 1939 వరకు ఒక బొంబాయి నౌకాశ్రయంలో మాత్రమే పాఠశాలవుండేది. ఇప్పుడించుమించు అన్ని ముఖ్యస్థానములలో పాఠశాలలున్నాయి. ఒక్క బొంబాయిలోనే 90 మంది ఉపాధ్యాయులున్నారు. 15 మంది ఓడలపైన, మిగతా మిగిలిన రిక్రూటింగు కేంద్రాలలోనూ ఉన్నారు.

ఒ. వి.

# రూ. 1700 మంత్రం చేసిన దొంగ

దారలీ, జూలై 1: మల్లా అబూబకరు అను నతడు గొప్ప మంత్రవేత్త నని, భూతముల సహాయముతో విశ్వర్యసిద్ధి చేసెదనని బెంగాలునందలి పాట్నా పట్టణములో ఒక కంట్రాక్టరు కుమారునితో చెప్పెను. అతడు 1700 రూపాయలు తెచ్చి అబుబకర్ చేతికిన్ని, అతని వెంటనున్న అబ్దుల్ హమీదు చేతికిన్ని యిచ్చెను. ఈ మొత్తమును రెట్టింపుగా వృద్ధిచేయవలసినదని కోరెను. ఈ మంత్రజ్ఞుడు అతనిని మరునాడు రమ్మనెను. మరునాడు వెళ్లగా ఆ యిద్దరు కనిపించలేదు. మంత్రజ్ఞుడు మాయమయ్యెను. ఇచ్చినపైకము అదృశ్యమైంది. పోలీసువారికి రిపోర్టు చేయగా వారిని అరెస్టుచేసిరి. హమీదును చేలీలోను, అబూబకరును బెంగాలులోను అరెస్టుచేసిరి. చేలీ మాజిస్ట్రేటు వారిద్దరికి 2 సం॥ కఠినశిక్ష, 200 జరిమానా విధించెను.

అ. ప్రె.

# కస్తూరిబా నిధి

(1-వ పేజీ తిరువాయి)

వచ్చు, అనిపిస్తుంది. నేను చెప్పినవన్నీ పరిశీలిస్తే ఈ మొత్తం ఏం సరిపోతుం దనిపిస్తుంది. నేను వ్యాఖ్యానించిన రీతిగ నిధిని వినియోగించాలనే వుద్దేశ్యం ధర్మకర్తలకు లేకపోతే, నా అభిప్రాయంతో వారేకీభవించకపోతే ఈ ధర్మసంస్థకు నేను అక్కరకురాని అధ్యక్షుణ్ణి అవుతాను. భాగ్యవంతులదగ్గరే డబ్బువసూలు చెయ్యాలనీ సామాన్య జనం ఇవ్వకుండ్లేదనీ నేను న్నానని ఒకపుకొగు వ్యాపించింది. ఇది పద్ధతి అదిద్దం దేశము తా నిధిని వసూలు చేయగల సమర్థులు పెద్దతలకాయలూ కారాగారాల్లో ప్రస్థుతున్నారు వారు అక్కడ వున్నంతకాలం నాచేతులు పడిపోయినట్లే. అందువల్ల భాగ్యవంతులైన నాస్నేహితులు తమ బలాన్నంతా గుంజుకురావాలని నేనుకొన్నాను. కాంగ్రెసూ, కాంగ్రెసు సేవకులూ పూరికే కూర్చోవాలని నేను ఎన్నడూ మనస్సులో అనుకున్న పాపాన్నా పోలేదు. ఇది జాతీయ స్మారకం. ప్రతివాడు గూడా వాడి రాజకీయా లెటువంటివైనా సరే-ఇష్టంగలిగినంతా సమర్పించుకోవాలి. భాగ్యవంతులే డబ్బిస్తే అది స్మారకచిహ్నమేగాదు.

"సజరాత్‌లో నిధి వసూళ్లకు సలహా అడగటానికి మృదులాబెన్ నా దగ్గరకు వచ్చింది. దాదాసాహెబ్ మవులాంకర్ నాదగ్గరకు వచ్చి చర్చించారు. అందుచే ఏదో కొంత అప్రస్తుతమైన అనమానము వ్యాపించింది. ఈ అనమానము తుమించరానిది. డబ్బు గలవాళ్ల దగ్గర మీ కున్న పలుకుబడినంతా వుపయోగించండి' అని ఆయనకు మాత్రంచెప్పాను. నాకు మళ్లేనే ఆయన సుస్తీ మనిషి ఇంటింటికీ జోలి పుచ్చుకు తిరగమని ఆయన మూలపడ బంనా కిష్టంలేదు. ఇంకా వున్నవాళ్లతోనే సుళువుగా ఈ ఏర్పాట్లు చేసుకోవచ్చు.

"గాంధీగారు భాగ్యవంతుల్నే ఇమ్మన్నాడు. మనకేం పట్టింది. అని నిధిలా నమ్మకంవుండి ఇవ్వగల్గివుండి ఇవ్వలేక పోయినా మిత్రులుచేత ఇప్పించలేకపోయినా చాలా శోచనీయం" ప్రభుత్వంవారు ఖండించి జెయిల్లో వేసిన ఒక డెటినూ భార్య గతించింది. ఆమె స్మారకం కోసం ఇంతేముంది కోటీశ్వరులు, పికరు లేకుండా ధైర్యంగా అండగావుండటానికి ముందుకు వచ్చి పూనుకున్నారంటే ఇదిపుణ్యచకం. అధ్యక్షుడుగా ఎన్నుకొన్న నాకు ఎంతో సంతోషమైన సంగతి.

భాగ్యవంతులను నా స్నేహితులుగా నేను వేసుకున్నాను. సత్యాహింసకోసం పరితపించే పెద్దమనిషికి వీరితో సంబంధమేమని నన్ను విమర్శించేవారు లేకపోలేదని నాకు తెలుసు. అల్లాంటివారితో సంబంధమే నా అహింసకు ప్రధానచిహ్నము వారితో నాకు వుండే చెలిమి అంతరార్థం చాలామంది నా మిత్రులు యెరుగుదురు. అనేక నిర్మాణ కృత్యాలకు వారు డబ్బిస్తున్నారు. ఆ నిర్మాణ కార్యక్రమం కొంత చాలా ధర్మకార్యాలకి చెందిన విషయం. అ. భా. చరకాసంఘం, గ్రామపరిశ్రమల సంఘం, ప్రాథమికవిద్య (హిందూస్థానీ తాలిమిసంఘపద్ధతులమీద) ఇల్లాంటి ధర్మకార్యాలకు అనుమతికలేకుండా వాళ్లజేబుల్లోకి నాచేతులు పోనిస్తాను. వాళ్లూ అభ్యంతరం చెప్పరు. నాస్నేహంవల్ల వారికి లాభించేదేమీ లేదని నాకు తెలిసినంతవరకు చెబుతున్నాను. వీళ్లు వ్యాపారంలో పైకివచ్చినవాళ్లు - రాణించారు-అన్న తర్వాతనే వాళ్లతో నాకు సంబంధం ఏర్పడింది. భాగ్యవంతులను స్నేహం చేసుకోవటంతో నాపని పూర్తికాదు. కోటానుకోట్ల నిరుద్యోగుల అభిమానులుగా వారిని మార్చి బుద్ధిపూర్వకంగా తమ శ్రేయస్సును పంచిపెట్టేట్లు చెయ్యాలి. అప్పుడు నాపని పూర్తిఅయినట్లు.

ఈ డబ్బును రాజకీయ వ్యవహారాలకు వినియోగిస్తారేమోనని కొందరు శంకిస్తున్నారు. అల్లాంటి అభిప్రాయం నాకెంత మాత్రం లేదని ఖండితంగా వాగ్దానం చేస్తున్నాను. అ. భా. చరకాసంఘంపైన చెప్పిన ఇతర సంస్థలూ, కాంగ్రెసు ప్రారంభించినవైనా, వాటికి రాజకీయ తత్వం ఏమీ లేదు. ఈ స్మారకనిధి వుద్యమం కాంగ్రెసుగాని కాంగ్రెసువారులుగాని ఆరంభించింది కాదు. పూర్తిగా ధర్మకార్యం కోసమే కాంగ్రెసేతరులే దీనికి పూనుకున్నారు. ఏ భారతీయుడు గాని-అతడు రాజకీయ వేత్తఅయినా కాకపోయినా-ఏ మహత్తర కార్యంచేసినా, దానికి రాజకీయ ప్రాధాన్యం లేకుండా వుండదు ఈ సందర్భంలో సంస్కృతి, విజ్ఞానం, దర్శనశాస్త్రం ఈ రంగాల్లో భారతీయుల మహత్కార్యాలు నా స్ఫురణలో వున్నవి"

మహాత్ముని వుపన్యాసానంతరం నిధి వుద్దేశ్యాలనుగూర్చి చర్చ జరిగినమీదట, ఆయన తెలిపిన వుద్దేశ్యాన్ని ఏకగ్రీవంగా కమిటీవారంగీకరించారు.

గాంధీజీ కల్లడించిన అభిప్రాయాలకు అనుగుణంగా నిధినిబంధనలు సవరించి గ్రామీణులైన స్త్రీలు, పిల్లలకే ఈ నిధి వినియోగించి తీర్మానించబడింది.

అంబాలాల్ సారాభాయ్‌గారి సూచనపై, సరియైన ధర్మపత్రం మూలబుతయారుచెయ్యటానికి ముగళదాస్ పక్వాసా, కె. ఎం. మన్షీ, మవులాంకర్ గార్లను నియమించారు.



ఫ్రాన్సులో దాడితైవెళ్లి, శత్రు ప్రతిఘటనను స్వీకరించే ఒక అమెరికా విమానం



దక్షిణ పసిఫిక్‌లో ఒక మిత్రరాజ్య 'పరిశీలనార్థక' విమానం

# పెద్దయెత్తు యుద్ధానికి రోమెల్ సన్నాహాలు

జూలై 3: బ్రిటిష్ రెండవసేన ఎదురుగా తిలీ-కేన్ రంగంలో పెద్దఎత్తు యుద్ధానికి రోమెల్ సేనాని విపులసైనిక సమీకరణ చేయుచున్నాడని నేడు మిత్రకార్యాలయంలో తెలుస్తోంది.

# మిన్‌స్క్ యుద్ధం ప్రారంభమైంది

మాస్కో, జూలై 3: మిన్‌స్క్ యుద్ధం ప్రారంభమైంది. ఈ రక్షణ కేంద్రాన్ని సంరక్షించుకోడానికి జర్మనులు కొత్త శక్తివంతమైన మొదటిరకపు పైకిదళాలను పంపుతున్నారు.

మిన్‌స్క్ పోయిందంటేవార్సా కెర్లిన్‌లకు దారి ఏర్పడుతుంది.

# రక్షణ సైన్యం ఆసుపత్రి

## ప్రత్యేక వార్డు ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

నిదుబ్రోలు, జూలై 1: స్థానిక సాల్వేషన్ ఆర్మీ హాస్పిటలులో నూతనముగా నిర్మించిన విరాళములవల్ల కట్టబడిన వార్డుల ప్రారంభోత్సవము శ్రీయం. జయానందంగారి (డిప్యూటీ తహశీల్దారు పొన్నూరు) అధ్యక్షతన క్రింద జరుపబడెను. ప్రారంభోత్సవమునకు స్థానికాధికారులు పురప్రముఖులు చాలామంది వచ్చిరి.

డాక్టర్ యం. రాండుదొరసానిగారు హాస్పిటలు కట్టించిన దగ్గరనుంచి యిప్పటివరకు జరిగిన పని అభివృద్ధి ధర్మదాతలు చేయుచున్న సహాయమును గురించి చెప్పుచూ యీ ప్రారంభోత్సవము జరుపవలసిన శ్రీ చుండూరు వెంకటరెడ్డిగారు ఈరోజు రాజాలనని తంతి యిచ్చినారనియు యిందువల్ల మన అందరికి ఆశాభంగము గలిగిన దనియు చెప్పిరి.

వార్డు ప్రారంభోత్సవము డాక్టర్ వి. హెచ్. మిల్లీగారిచే జరుపబడెను.

అధ్యక్షులవారు ప్రతివారు వైద్యసహాయముచే పని జరుపుకొనగలరనియు మానవబలము, అధికారబలము, సంఘబలము, ఎన్నిబలములు మానవుకి వున్నమూ వైద్యబలములేనిది పని జరగదనియు హాస్పిటలు వారు రోగులకు సేవచేయుచున్నారంటే దైవసేవ జేయుచున్నామనుకొని చేయుదురనియు డబ్బుకోసము యింత త్యాగము చేయువారు అరుదనియు, అందరు హాస్పిటలు అభివృద్ధికి తోడ్పడవలయుననియు, హెచ్చరించి రావు ఎం. రాండుదొరసాని, డాక్టరు యస్. ప్రకాశరావు, పి. సత్యానందంగార్లు నర్సులు అందరు నిరమత్యముతో మానవసేవజేయుచూ హాస్పిటలును అభివృద్ధికి తెచ్చుచున్నందుకు వారిని అభినందించుచూ మాట్లాడిరి.

### బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, జూలై

| | |
|---|---|
| వెండి హాజరు | 132-4-0 |
| ,, సెటిల్మెంటు వాయిదా | 128-4-0 |
| బంగారు హాజరు | 73-15-0 |
| ,, సెటిల్మెంటు వాయిదా | 73-13 0 |
| నవరను | 50-13-0 |

నేటి ప్రత్తిధర

| | |
|---|---|
| జూలై ,, రు. | 409-4-0 |
| సెప్టెంబరు | 429-4-0 |

### రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం.యస్.యం. రైల్వే 1944 సం॥ ఏప్రిల్ నెల 1-వ తేది

| బండ్లపేరు | బయలుదేరు వేళ | వచ్చు వేళ |
|---|---|---|
| కలకత్తా మెయిలు | సా. 6 0 | ఉ. 9 20 |
| గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్ | ఉ. 7 50 | రా 7 35 |
| వాల్తేరు ప్యాసింజరు | ఉ. 8 50 | ఉ. 11 45 |
| ,, ప్యాసింజరు | సా. 6 30 | రా. 7 25 |
| బొంబాయి మెయిలు | రా. 9 0 | ఉ. 7 5 |
| ,, ఎక్స్‌ప్రెస్ | ఉ. 7 30 | రా 6 55 |
| రేణిగుంట ప్యాసింజరు | — | ఉ. 9 50 |
| బెంగ్లూరు మెయిలు | రా. 8 20 | ఉ. 6 30 |
| బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్ | మ. 10 35 | మ. 5 30 |
| బెంగ్లూరు ప్యాసింజరు | ఉ. 6 0 | రా. 10 0 |
| బెంగ్లూరు ప్యాసింజరు | రా. 9 10 | ఉ. 5 40 |
| అరక్కోణం ప్యాసింజరు | సా. 5 50 | — |

సెంట్రల్ యస్. ఐ. రైల్వే

| | | |
|---|---|---|
| నీలగిరి ఎక్స్‌ప్రెస్ | రా. 8 5 | ఉ. 6 50 |
| మల-కొ. ఎక్స్‌ప్రెస్ | రా. 7 10 | ఉ. 7 20 |

ఎగ్మూరు

| | | |
|---|---|---|
| ఇండోసీలోనుఎక్స్‌ప్రె | రా. 8 20 | ఉ. 7 45 |
| తిరుచినాపల్లి ప్యా॥ | ఉ. 8 0 | సా. 7 20 |
| మధురపార్సె-ప్యాసిం | రా. 10 50 | ఉ. 6 5 |

జాన్ హాల్, మోరియా మాంటెల్

'ఆలీబాబా 40 దొంగలు'

# మదరాసు రేడియో

## జూలై 4 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 అలమేలు వట్టాధిరామన్. మ॥ 1,40; 2-30 రికార్డులు. సా॥5-30; రా॥ 10-0 యస్. పి. హంసాదమయంతి. 6-40 జంత్ర సమ్మేళనం. 7-10 యస్. వి. దింకర్‌రావు. 7-45 ఆంధ్రమహాభారత ప్రశంస - పదలాలిత్యం (తెలుగుప్రసంగం) 8-0 యం. డి. పార్థసారథి.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులోవార్తలు. 6-40 రంగస్థలం. సా॥ 7-0; రా॥ 9-30 యస్. వి. దింకర్‌రావు. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

## జూలై 5 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; కే. వి. మల్లయ్య (నాగస్వరం) మ॥ 1-0 యస్. బాలసుబ్రహ్మణ్యన్. 1-40; 2-30 రికార్డులు. 2-10 లీల మన్నాదినాయర్. సా॥ 5-30 సైనికులకై ప్రసారం. 6-40 జంత్ర సమ్మేళనం, 7-10 డి. శ్యామల. 7-45 మానవాభ్యుదయము - మానసిక ప్రవృత్తి (తెలుగు ప్రసంగం) 8-0 ఏ. నారాయణ అయ్యర్ (గోటువాద్యం) 9-45 అమెరికాగూర్చి ప్రసారం. (ఢిల్లీనుంది) 10-0 జంత్రసమ్మేళనం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులోవార్తలు. సా॥ 6-40 జానపదము, (కవి కొండల వెంకట్రావు) 7-0 వాద్యసమ్మేళనం. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

# మదరాసు ధరలు

మదరాసు, జూలై 3:

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపెల్లర్ గిడ్డంగులు) క్రొత్తరకం పెసిపవ్వు డిలా అసిపువెం 75-0-0 వేరుపెనగపూవె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి చెక్కురకం 167-0-0 ఎక్సుపెల్లర్ సేల్స్ టాక్సుతో వహా 168 169/- పెంకాయ పూవె 38 పౌనుగలదద్దా 1 కి 18-8-9 కొబ్బరి బొయిలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొబ్బరిచెర 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 11 వ రకం 204-0-0

చక్కెర: కాన్పూరు 46-0-9. 49-2-9. బంగారు, వెండి: వరను 1 కి (దిల్లీరడర) 51-2-0 పెట్లాబంగారు తులం 74-5-0: పీనుపెంటి తులము 100 కి (రెడి) 132-0-0 తులంవెండి 1 కి 1-6-0.

సేల్స్‌టాక్సు, ప్రత్యేకం.


వెలువడినది.

ఆంధ్రపత్రిక

తారణ సంవత్సరాది సంచిక

[కొంతమంది వ్యాసకర్తలు]

శ్రీయుత శొంఠి రామమూర్తిగారు
,, మామిడిపూడి వెంకటరంగయ్యగారు
,, కోటంరాజు రామారావుగారు
,, దిగవల్లి శివరావుగారు
,, వున్నవ లక్ష్మీనారాయణగారు
,, వేలూరి శివరామశాస్త్రిగారు
,, అడిదము రామారావుగారు
,, కూర్మా వేణుగోపాలస్వామిగారు
,, భమిడిపాటి కామేశ్వరరావుగారు
,, విస్సా అప్పారావుగారు
,, చెళ్లపిల్ల వెంకటశాస్త్రిగారు
,, పరవస్తు వెంకట రామానుజస్వామిగారు

వెల రెండురూపాయలు. పోస్టేజి ప్రత్యేకము. అ. 8.

సొమ్మును మనియార్డరు చేయగోరెదము. వి. పి. లు పంపు పద్ధతి లేదు.

ప్రతులకు మీ సమీపమునగల మా యేజంట్లవద్ద దొరకును లేదా మాకు వ్రాసి తెప్పించుకొనుడు.

ఆంధ్ర పత్రిక: తపాలా పెట్టె 212, మద్రాసు.


Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.